


RNI : APTEL/2015/62250

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు వార పత్రిక

సంపుటి : 11 సంచిక : 33 ఆదివారం ఆగస్టు 16, 2026 పేజీలు : 4 వెల : 2/-











# ‘క్రైం కౌంటర్’ పత్రికా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




- ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించిన డీఎస్పీ చైతన్య
- డీఎస్పీ చేతుల మీదుగా పరివర్తన స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ
- పత్రిక మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే ఆకాంక్షన్న డీఎస్పీ

**క్రైం కౌంటర్, అసోసియేట్ ఎడిటర్:** సత్తెనపల్లి లోని ఉమ్మడి గుంటూరు జిల్లా ‘క్రైం కౌంటర్’ పత్రికా కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగాయి. ఈ వేడుకలకు స్థానిక ముఖ్య అతిథిగా సత్తెనపల్లి డీఎస్పీ కృష్ణ చైతన్య హాజరై పత్రిక ఎడిటర్ అండ్ చీఫ్ కె.వర ప్రసాద్, సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి త్రివర్ణ పతాకానికి ఘనంగా వందనం సమర్పించారు.

### డీఎస్పీ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రైం కౌంటర్ సంపాదకులు ప్రసాద్ ఆధ్వర్యంలో పరివర్తన పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులను పంపిణీతో పాటు రైస్ బ్యాగ్ ను పేద విద్యార్థులకు అందించారు. ఆయన చేతుల మీదుగా ఈ సాయాన్ని అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని దేశ పురోగతిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా డీఎస్పీ ఆకాంక్షించారు.

### సమాజ హితానికి ‘క్రైం కౌంటర్’ కృషి అభినంద నీయమన్న డీఎస్పీ

జెండా ఆవిష్కరణ అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎత్తిచూపుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థకు, ప్రజలకు మధ్య వారధిగా ‘క్రైం కౌంటర్’ పత్రిక అందిస్తున్న సేవలను కొనియాడారు. ”నిజాయితీ తో కూడిన పాత్రికేయమే ప్రజాస్వామ్యానికి అసలైన బలమని క్రైం కౌంటర్ పత్రిక భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తూ మున్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన కోరారు.

### దేశభక్తి నినాదాలతో సందడి

డీఎస్పీ జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ‘వందేమాతరం’, ‘భారత్ మాతాకీ జై’ నినాదాలతో పత్రికా కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ కార్యక్రమంలో పాల్గొన్నవారు దేశభక్తిని చాటుకున్నారు.

### అతిథిగా ప్రముఖ న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్

డీఎస్పీ చైతన్య తో పాటు మరొక ముఖ్య అతిథిగా ప్రముఖ సీనియర్ న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. “స్వాతంత్ర్యం అంటే కేవలం స్వేచ్ఛ మాత్రమే కాదు, బాధ్యత కూడా అని సమాజంలో నేరాలను అరికట్టడంలో, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంలో జర్నలిజం, న్యాయవ్యవస్థ రెండూ కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

**క్రైం కౌంటర్ సిఈవో ప్రసాద్** సమాజ హితం కోసం గత కొన్నేళ్లుగా నిరంతరం శ్రమిస్తూ, నిజాలను నిర్భయంగా బయట పెడుతుండటం అభినందనీ యమని కొనియాడారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన డీఎస్పీ, ప్రముఖ పారిశ్రామిక వేత్త, అడ్వకేట్ ను పత్రికా యాజమాన్యం శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రైం కౌంటర్ పత్రిక ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.








గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349



## దిమాగీ నక్సల్స్‌తో జాగ్రత్త: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. దిమాగీ నక్సల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. దిమాగీ నక్సల్స్ పదాన్ని ఆయన పూర్తిగా వివరించలేదు కానీ, వారిని గుర్తించి, వేరు చేయాలని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. దిమాగీ నక్సల్స్ ఓ కొత్త రకమైన శత్రువు అన్నట్లు ఆయన తెలిపారు. మావోయిస్టు మైండ్‌సెట్ ఉన్న వ్యక్తులు ఇప్పుడు దేశ రాజకీయాల్లో భాగస్వామ్యం అవుతున్నారని, కొందరు ప్రభుత్వ కమిటీల్లోనూ అడ్వైజర్‌లగా విధులు నిర్వర్తిస్తున్నారని, మావోయిస్టు ఐడియాలజీ దేశ విధానాలపై ప్రభావం చూపిందని, దట్టమైన అడవుల్లో ఉండే నక్సల్స్‌ను అంతం చేశామని, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని రక్షించామని, సాయుధ నక్సలైట్లు అంతం అయినా, దిమాగీ నక్సల్స్ మాత్రం అలాగే ఉన్నారని ప్రధాని అన్నారు. ఆ నక్సల్స్ దేశంలో హింస, అల్లర్లు సృష్టిస్తున్నారని మోదీ ఆరోపించారు. సమాజాన్ని తమ తప్పుడు మార్గంలోకి తీసుకెళ్లేందుకు విభిన్న వ్యూహాలను అమలు చేస్తుంటారని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## ఎరుపు రంగు బంధానీ తలపాగ ప్రత్యేకత

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇతరుల్ని ఆకర్షించే విషయంలో ముందుంటారు. ఏవైనా వేడుకలు జరిగేటప్పుడు.. అందరి కళ్లూ ఆయనపైనే ఉంటాయి కాబట్టి.. తనదైన ప్రత్యేకతను చాటు కునేందుకు డ్రెస్‌లు, తలపాగాల విషయంలో ప్రత్యేక దృష్టి పెడతారు. అలానే ఈసారి 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకట్టుకునే దుస్తులతో పాటు ధరించే తలపాగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోదీ ఈ వేడుకల్లో క్లాసిక్ ఆఫ్-వైట్ కుర్తా-పైజామా, బ్రౌన్ స్లీవ్‌లెస్ జాకెట్‌తో కనిపించగా, తలకు ఎరుపు రంగు బంధానీ తలపాగతో అందర్నీ ఆకర్షించారు.

టై-అండ్-డై సఫా ముదురు ఎరుపు రంగు, చక్కటి తెలుపు, పసుపు రంగు చుక్కలతో అలంకరించిన తలపాగతో మెరిశారు. ఆయన భుజం వరకు జాలువారే ఆ తలపాగ అందర్నీ అమితంగా ఆకర్షించింది. అందుకు అనుగుణంగా పాకెట్‌కి త్రివర్ణ పాకెట్ స్క్వేర్‌ను జతచేశారు. చారిత్రాత్మక 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానమంత్రి ధరించిన వస్త్రధారణ భారతదేశపు స్వదేశీ వస్త్ర వారసత్వాన్ని చాటిచెప్పింది.

ఆ స్ఫూర్తిని ప్రోత్సహించారు.. గత దశాబ్ద కాలంగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ధరించే తలపాగా ఫ్యాషన్‌కు అతీతంగా, భారతదేశపు విభిన్న ప్రాంతీయ హస్తకళలకు ప్రతీకాత్మక నిదర్శనంగా నిలుస్తోంది. ప్రధానంగా గుజరాత్, రాజస్థాన్‌లలో పాతు కుపోయిన టై-అండ్-డై బంధానీ సాంకేతికత, కళాత్మక నైపుణ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈసారీ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం కూడా ఈ ప్రతిష్టాత్మక వస్త్ర కళారూపాన్ని ఎంచు కోవ డం ద్వారా, ప్రధానమంత్రి భారతీయ హస్తకళను ప్రదర్శిస్తూ, ప్రపంచ వేదికపై 'వోకల్ ఫర్ లోకల్' స్ఫూర్తిని ప్రోత్సహించారు. కాగా, 2014లో ప్రధాని మోదీ, ప్రకాశవంతమైన ఎరుపు రంగు బంధేజ్ తలపాగాకు భిన్నమైన ఆకుపచ్చ తోకను జతచేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒక కొత్త ఒరవడిని సృష్టించారు. అప్పటి నుండి, ఆయన ధరించే తలపాగాలు ఎర్రకోట వేడుకలలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూసే దృశ్యాలలో ఒకటిగా మారిపోయింది.

## కోటి మంది యువతకు ఏఐ స్కిల్స్ నేర్పిస్తాం

ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం పెరుగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దేశంలో ఉన్న యువత కూడా ఆ టెక్నాలజీలో నిష్ణాతులు కావాలని ప్రభుత్వం ఆశిస్తున్నది. దీని కోసం రాబోయే ఏడాదిలోగా దేశవ్యాప్తంగా సుమారు కోటి మంది యువతకు ఏఐ స్కిల్స్ నేర్పించనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఢిల్లీలోని ఎర్రకోట నుంచి ఇవాళ ఆయన జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో ప్రస్తుతం సుమారు రెండున్నర లక్షల స్టార్టప్‌లు ఉన్నాయని, ఇటీవల తమ ప్రభుత్వం ఏఐ ఇంపాక్ట్ సదస్సును నిర్వహించిందని, ఏఐ పరిధి చాలా త్వరగా విస్తరిస్తోందని, ఎర్రకోట నుంచి దేశ యువతకు ఓ ప్రకటన చేస్తున్నానని, రాబోయే సంవత్సర కాలంలో దేశంలోని కోటి మంది యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్యాన్ని నేర్పించనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఏఐ ప్రపంచంలో ఆ యువతను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. సప్త ధార విజన్‌లో భాగంగా టెక్నాలజీ, ఇన్నోవేషన్‌ను మూడవ శక్తిగా పరిగణిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏఐ, క్వాంటమ్ టెక్నాలజీ, స్పేస్, రోబోటిక్స్, డేటా సెంటర్ల రంగం వేగంగా విస్తరిస్తోందని, కొత్త అవకాశాలను అందిపుచ్చుకునేందుకు యువతకు ట్రైనింగ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మేడిన్ ఇండియా 6జీ దేశంలోని ప్రతి మూలకు చేరుకోవాలని, ఇదే తమ లక్ష్యమని మోదీ అన్నారు.

## ఎర్రకోటపై తొలిసారి ప్రతిధ్వనించిన వందేమాతర గీతం

చరిత్రాత్మక ఘటన చోటుచేసుకున్నది. వందేమాతరం గేయాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇవాళ పూర్తి స్థాయిలో ఆ గీతాన్ని పాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ గేయాన్ని పాడడం ఇదే మొదటిసారి. వందేమాతరం గీతాన్ని రాసి 150 ఏళ్లు పూర్తి అవుతోంది. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గేయం కీలక పాత్ర పోషించింది. దేశ ప్రజల్లో ఆ పాట జాగృతి నింపింది. ప్రధాని మోదీ జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తర్వాత ఎర్రకోటపై వందేమాతర గీతం ప్రతిధ్వనించింది. తొలుత 21 గన్ సెల్యూట్ చేశారు. 1721 ఫీల్డ్ బ్యాటరీ సెర్మోనియల్ గ్రూపు ఈ సెల్యూట్ నిర్వహించారు. 105 ఎంఎం లైట్ ఫీల్డ్ గన్స్ వాడారు. ఆర్మీ బ్యాండ్ ద్వారా వందేమాతరాన్ని ఆలపించారు. ఎర్రకోట వేదికపై రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు పూలవర్షం కురిపించాయి. ఓ హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని మోసుకెళ్లింది. మరో హెలికాప్టర్ వందేమాతరం గీతం రాసిన జెండాను తీసుకెళ్లింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి వందేమాతరం గీతాన్ని ఎర్రకోట వద్ద ఆలపించారు.


























# స్వయం సమృద్ధి భారత్ దిశగా అడుగులు.. 2047 నాటికి వికసిత్ భారత్

ఢిల్లీ : దేశం స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకుండా సొంత సామర్థ్యాలను పెంచుకోవడం, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడం ద్వారా 'ఆత్మనిర్భర్ భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా 'వందే మాతరం' నినాదం మార్మోగుతోందని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతోందని మోదీ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 12 ఏళ్లలో దేశం అనేక రంగాల్లో గణనీయమైన మార్పును సాధించిందని ప్రధాని చెప్పారు. గత 5-7 దశాబ్దాల్లో సాధించలేకపోయిన లక్ష్యాలను రానున్న 5-7 ఏళ్లలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆలోచనా విధానంలోనూ, లక్ష్యాల సాధనలోనూ సంస్కరణలు చేపట్టాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్‌ను నిర్మించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం, సామర్థ్యమే దేశానికి అతిపెద్ద బలమని అన్నారు.

### 'ఆత్మనిర్భర్ భారత్' కీలకం

భారత్ ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడాలని మోదీ స్పష్టం చేశారు. 'మేక్ ఇన్ ఇండియా', 'స్వదేశీ', 'లోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాలకు ప్రజలు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. దేశ అవసరాలను దేశీయంగానే తీర్చుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

సెమీకండక్టర్ రంగంలో స్వావలంబన సాధించేందుకు భారత్ కీలక అడుగులు వేస్తోందని చెప్పారు. ఇప్పటికే మూడు సెమీకండక్టర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు ప్రారంభమయ్యాయని తెలిపారు. దేశ ఇంధన భద్రతకు అణుశక్తి కీలకమని ప్రధాని పేర్కొన్నారు. 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఈ దశాబ్దంలో ఐదు కొత్త అణు రియాక్టర్లను ప్రారంభించేం దుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్ నిర్మా ణంలో యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని మోదీ అన్నారు. దేశ అభివృద్ధికి యువతే అతిపెద్ద లబ్ధిదారులుగా నిలుస్తారని పేర్కొ న్నారు. స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, సాంకేతిక రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### ప్రపంచంలో భారత్‌కు పెరుగుతున్న గౌరవం

భారత్ ప్రపంచంలో విస్తృతంగా ఆమోదం పొందిన, గౌరవనీయమైన దేశంగా ఎదుగుతోందని ప్రధాని అన్నారు. స్థిరమైన రాజకీయ వ్యవస్థ, బలమైన ప్రభుత్వం, చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం, న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం దేశ బలానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు. 2014 నుంచి దాదాపు 40 దేశాలతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు, వాణిజ్య భాగస్వామ్యాలు కుదుర్చుకుందని తెలిపారు. ఇటీవల కుదిరిన వాణిజ్య ఒప్పందాల ద్వారా దేశీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు భారీ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు.

### సంక్షోభాల్లోనూ దేశం ముందడుగు

కరోనా మహమ్మారి, యుద్ధాలు, అంతర్జాతీయ అనిశ్చితి వంటి అనేక సవాళ్లు ఎదురైనా భారత్ తన అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించిందని మోదీ అన్నారు. ఒకప్పుడు 'ఫ్రాజైల్ ఫైవ్' దేశాల్లో ఒకటిగా ఉన్న భారత్ ఇప్పుడు ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని పేర్కొన్నారు.

గత 12 ఏళ్లలో రక్షణ ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగిందని,



ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తి దాదాపు ఐదు రెట్లు పెరిగిందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలోనూ భారీ వృద్ధి సాధించామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ భారత రైతులపై ఆ ప్రభావం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రధాని చెప్పారు. ప్రపంచ సంక్షోభాల ప్రభావాన్ని ఎదుర్కొంటూనే దేశం తన సామర్థ్యంతో ముందుకు సాగుతోందన్నారు.

### 700 నగరాలకు పైప్డ్ గ్యాస్

12 ఏళ్ల క్రితం కేవలం 70 నగరాలకే పైప్డ్ గ్యాస్ సౌకర్యం ఉండగా, ఇప్పుడు 700 నగరాలకు విస్తరించిందని మోదీ తెలిపారు. దేశవ్యాప్తంగా 1.75 కోట్ల కుటుంబాలు పైప్డ్ గ్యాస్ కనెక్షన్లతో అనుసంధానమయ్యాయని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం, ప్రతి మనసులో దేశభక్తి ఉండాలని ప్రధాని ఆకాంక్షించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధులకు నివాళులర్పిస్తూ.. వారి కలలను సాకారం చేసే దిశగా ప్రతి భారతీయుడు పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగా, ఎర్రకోట వేడుకల్లో తొలిసారిగా పూర్తి 'వందే మాతరం' గీతం ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశంలోని వివిధ వర్గాలకు చెందిన దాదాపు 5,000 మంది ప్రత్యేక అతిథులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యానవన అధికారిగా సురేష్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం : ఉద్యానవన శాఖలో (ఆర్టికల్చర్) ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యానవన శాఖ అవార్డు అందుకున్నారు పెదకూరపాడు మండల ఉద్యానవన శాఖ అధికారి నలమాల సురేష్. ఈ సందర్భంగా ఆగస్టు 15వ తేదీ గౌరవ మంత్రి గారి చేతుల మీద అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందని ఈ అవార్డు రావడం వల్ల ఉద్యానవన శాఖలో ప్రజలకు ఇంకా మంచి సేవలు అందించే ఉత్సాహం ఏర్పడిందని అన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కి సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్వో చేతుల మీదుగా డాక్టర్లకు ప్రశంస పత్రాలు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు నియోజకవర్గ క్రోసూరు మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అనిల్ కుమార్, మేరీ శ్రీకళ, ఎంఎల్ హెచ్ పి శివపార్వతులకు శనివారం నరసరావుపేట లో పల్నాడు జిల్లా డీఎంహెచ్వో చుక్కా రత్న మన్మోహన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కుమార్, ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న వైద్యులు మాట్లాడుతూ డిఎంహెచ్వో చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకోవటం సంతోషదాయకమన్నారు.

## డోర్ టు డోర్ టిడిపి పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు మండలం పొడపాడు గ్రామంలో జరిగిన 2ఏళ్ల నమ్మకం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .కూటమి నాయకులు కార్యకర్తలు,నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే కూటమి ఇచ్చిన హామీలను 90 శాతం అమలు చేసి చూపించామన్న ఎమ్మెల్యే. ముఖ్యమంత్రి చంద్రన్న నాయకత్వంలో రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, ముంతాజ్, యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛ



చీరాల,ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్): సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు దేశ స్వాతంత్ర్య ప్రాధాన్యతను వివరిస్తూ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించారు. దేశానికి స్వాతంత్ర్యం ఒక్కరోజులో లభించలేదని, దశాబ్దాల పాటు సాగిన పోరాటాలు, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు.

స్థానిక సెయింట్ మార్క్స్ సెంటినరీ సంఘం కాపరి రెవరెండ్ లెనిన్ బాబు మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవం కేవలం జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకునే రోజు మాత్రమే కాదని, దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులను స్మరించుకునే పవిత్రమైన రోజని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు తమ వ్యక్తిగత జీవితాలను, కుటుంబాలను, సుఖసంతోషాలను త్యాగం చేసి దేశం కోసం పోరాడారని గుర్తు చేశారు. వారి త్యాగాల వల్లే నేడు మనకు స్వేచ్ఛగా జీవించే అవకాశం, విద్యను అభ్యసించే హక్కు, మన అభిప్రాయాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ లభించాయని తెలిపారు.

కళాశాల మాజీ కరస్పాండెంట్ నూకతోటి సదానందరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సాధించిన అనంతరం దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత మరింత పెరిగిందన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా యువతలో దేశం పట్ల బాధ్యతా భావం పెరుగుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు మాట్లాడుతూ, విద్యార్థులు దేశ భవిష్యత్తు పౌరులుగా తమ బాధ్యతలను గుర్తించి ముందుకు సాగాలని అన్నారు. విద్యతో పాటు సమాజం పట్ల బాధ్యత, ఇతరుల పట్ల గౌరవం, క్రమశిక్షణ, నిజాయితీ వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. దేశాభివృద్ధికి యువత శక్తి ఎంతో అవసరమని, విద్యార్థులు తమ ప్రతిభను దేశ ప్రగతికి ఉపయోగించాలని కోరారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను నేటి తరం కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా భారతీయులంతా ఐక్యంగా ఉండాలని, దేశ సమగ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవించడంతో పాటు తమ బాధ్యతలను కూడా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధి కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి భాగస్వామ్యంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని వక్తలు అన్నారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజంలో సానుకూల మార్పుకు కారణమైతే అదే స్వాతంత్ర్య సమరయోధులకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో లూథరన్ సంఘం అడ్ హక్ కమిటీ సభ్యులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా పోలీస్ స్టేషన్, శక్తి టీమ్‌కు పురస్కారం



బాపట్ల, ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్): మహిళల రక్షణ, భద్రత కోసం విశిష్ట సేవలు అందిస్తున్న మహిళా పోలీస్ స్టేషన్, శక్తి టీమ్‌కు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా యంత్రాంగం తరపున పురస్కారం లభించింది. మహిళల భద్రత కోసం అందిస్తున్న సేవలకు గుర్తింపుగా మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావుకు జిల్లా మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్ చేతుల మీదుగా అవార్డు అందజేశారు.

మహిళలు, బాలికలపై జరిగే వేధింపులు, హింస, ఇతర సమస్యలపై తక్షణమే స్పందిస్తూ వారికి అండగా నిలవడంతో పాటు చట్టాలపై అవగాహన కల్పించడం, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలను మహిళా పోలీస్ స్టేషన్, శక్తి టీమ్ నిరంతరం చేపడుతున్నాయి. అదేవిధంగా మహిళలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకువచ్చేలా భరోసా కల్పిస్తూ, అవసరమైన సందర్భాల్లో కౌన్సెలింగ్, రక్షణ, చట్టపరమైన సహాయం అందిస్తున్నాయి. మహిళల భద్రత కోసం అందిస్తున్న సేవలను గుర్తించిన జిల్లా యంత్రాంగం సీఐ సుబ్బారావును సత్కరించింది. ఈ పురస్కారం మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీమ్ సభ్యుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని, మహిళల రక్షణ కోసం మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు ప్రేరణగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా జెండా పండుగ పాల్గొన్న రాధా రమణ



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : కోసూరు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో ఎస్.రాధా రమణ ఘనంగా శనివారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమణ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత తెలుపుతూ చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగఫలమే మనం అనుభవిస్తు స్వాతంత్రం అని తెలిపారు. అలాంటి మహానీయులని ఎప్పటికీ మర్చిపోకూడదు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటయ్య, టిడిపి సీనియర్ నాయకులు కాంద్రు కాశయ్య , నలజాల కోటేశ్వరరావు, మన్నెం శ్రీనివాసరావు, యోహాను మరియు డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసరావు సుభాని కార్యాలపు సిబ్బంది, విబిజి రాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలస్వామిని పరామర్శించిన ఎమ్మెల్యే ప్రవీణ్



క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : శనివారం పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామ సీనియర్ నాయకులు బాలస్వామి కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఎమ్మెల్యే వెంటా మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ మండల అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, వడ్లమూడి అప్పారావు, యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్, గంగినేని లీలావతి, వడ్లమూడి చిన్న, విరపునేని మురళి, గంగినేని చిన్న, మరియు ముఖ్య నాయకులు ఉన్నారు.

## నోట్స్ బుక్స్ పంపిణీ చేసిన స్నేహహస్తాలు ఫౌండేషన్



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు మండలం మోడల్ ప్రైమరీ స్కూల్ లింగంగుంట్ల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు అచ్చంపేటకు చెందిన స్నేహ హస్తాలు ఫౌండేషన్. పెన్సిల్స్, పెన్నులు, ఎక్కాల పుస్తకాలు,ఎరేజర్లు,క్రేయాన్ లు, ఒక మైక్ సెట్ అందించడం జరిగింది. మైక్ సెట్ కోసం స్నేహ హస్తాలు ఫౌండేషన్ పాఠశాల ఉపాధ్యాయిని జోస్ఫిన్ కు 5000 ఇవ్వడం జరిగింది. స్నేహ హస్తాలు ఫౌండేషన్ ప్రతినిధి ఎండ్లూరి బ్రహ్మేశ్వరావు విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో చాలా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని విద్యార్థులందరూ కష్టపడి చదువుకోవాలని మా సహకారం ఎల్లప్పుడూ ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ ఇలాంటి సేవా సంస్థలు పేద పిల్లలకు మంచి కార్యక్రమాలు చేస్తున్నాయని, భవిష్యత్తులో ఇంకా చాలా సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. హెచ్ఎం పారదర్శక పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే వేదికగా నిలుస్తోందని, అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి శైలజ ఉపాధ్యాయులు న్యామతుల్లా, ఝాన్సీ రాణి ,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** శనివారం పెదకూరపాడు నియోజకవర్గ గుంటూరు ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నా నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ నరిశెట్టి బాలరాజు, పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ యువ నాయకులు మరియు యువగళం కోఆర్డినేటర్ కోట అనిల్, ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది నరేష్ స్టాలిన్ గంజి మాల సాగర్, ఇంకా హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.


## గదుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మరియు అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అదనపు గదులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, ఎంఈఓ ఏకుల ప్రసాద్ రావు, యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, ముంతాజ్ ఇంకా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న నంబూరు శంకర్రావు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పెదకూరపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు నంబూరు శంకర్రావు శనివారం పాల్గొన్నారు.
స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం గుంటూరు లోని పెదకూరపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొని జాతీయ జండాను ఎగరావేశారు. ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరికి 80 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసారు. స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధన కోసం ప్రతీ ఒకరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పెదకూరపాడు నియోజకవర్గ వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 51 మందికి లబ్ధిదారులకు రూ. 45,73,417 విలువైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎం పి. లావు.శ్రీ కృష్ణ దేవరాయలు.



**క్రైమ్ కౌంటర్ :** నరసరావుపేట.(ఇంచార్జ్.జి ఎం.కె.గాంధీ. )స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నరసరావుపేట పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు, ఎల్‌వోసీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మొత్తం 63 మంజూరులకు సంబంధించి రూ. 65,97,740 విలువైన సహాయాన్ని లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో 51 మంది లబ్ధిదారులకు రూ. 45,73,417 చెక్కుల రూపంలో పంపిణీ చేయగా, అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం 12 మందికి రూ. 20,24,593 విలువైన ఎల్‌వోసీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ నిరుపేదలకు, బాధితులకు ఆపద్కాలంలో సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## ఘనంగా జెండా పండుగ పాల్గొన్న వెన్న సాంబశివరెడ్డి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెన్నజాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు కొండవీటి శీను, పార్టీ మండల బాలయ్య, తదితర నేతలు పాల్గొనిస్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించిన నాయకులు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరిన నాయకులు.

## విద్యార్థినులకు ప్యాడ్లు, పెన్నుల పంపిణీ..!



**పెద్దవడుగూరు, ఆగస్టు 15 : క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** ధర్మజ్ క్రాప్ గార్డ్ లిమిటెడ్, ధర్మజ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శనివారం విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య మాట్లాడుతూ... విద్యార్థినుల ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల ధర్మజ్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఇటువంటి సామాజిక కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగురు ఆదిత్య ట్రేడర్స్ ఫెర్టిలైజర్ షాప్ యజమాని సుంకి రెడ్డి, ధర్మజ్ కంపెనీ రాయలసీమ రీజినల్ మేనేజర్ సురేష్కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే వేదికగా నిలుస్తోందని, అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు.నాయుడు, కంపెనీ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## జెయంజె వృద్ధాశ్రమంలో దుర్గి పాస్టర్స్ ఫెలోషిప్ తరఫున ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.





**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని దుర్గి మండల గ్లోరీ జీసస్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ఏ జానయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దుర్గిలో ఉన్న జెయంజె వృద్ధాశ్రమం నందు వృద్ధులకు పండ్లు,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జి.ప్రభు కుమార్,ట్రెజరరీ కె సురేష్,జాయింట్ సెక్రెటరీ వెంకట్రావు, ఐ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జెండా పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జండా వందనం చేశారు . స్వాతంత్ర సమరయోధుల మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమం దిశగా ముందుకు వెళ్తుంది ఎమ్మెల్యే చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగైన విద్య యువతకు ఉద్యోగాల కల్పన కోసం లోకేష్ బాబు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా ....**తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు, కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు. కంభం పట్టణంలోని రావిపాడు రోడ్డులో ఒంటరిగా కనిపించిన చిన్నారిని కంభం పోలీసులు సురక్షితంగా పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చారు. అనంతరం చిన్నారి వివరాలను సేకరించి తల్లిదండ్రులను గుర్తించి వారికి అప్పగించారు. చిన్నారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించడంతో వారు కంభం మండలం ఎస్సై శివకృష్ణారెడ్డి ,కి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు....

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి.






**క్రైమ్ నరసరావుపేట. ఇంచార్జ్.జి.ఎం.కె.గాంధీ.–** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అదనపు పోలీస్ ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో కలిసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన పోలీస్ సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఎస్పీ స్వయంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,మత, వర్గ ఆర్థిక భేదాలు లేకుండా భారతజాతి మొత్తం ఒక్కటిగా జరుపుకునే ఏకైక వేడుక స్వాతంత్ర్య దినోత్సవమని, ఇది మన "భిన్నత్వంలో ఏకత్వం" సంస్కృతిని ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. మన స్వేచ్ఛ, సమానత్వాల సాధన కోసం పెద్దలు చేసిన మహోన్నత త్యాగాలు,పోరాటాల ఫలితంగానే నేడు మనం స్వతంత్ర భారత పౌరులమయ్యామని గుర్తుచేశారు. ఆ త్యాగధనుల వారసత్వాన్ని కాపాడుతూ సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షించాలని, ప్రజలందరితో స్నేహపూర్వక, సోదరభావ వాతావరణాన్ని పెంపొందించేందుకు పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి, ఎస్బీ సీఐలు ఆంటోనీ రాజ్ (ఎస్ బి–1), తిరుపతిరావు (ఎస్ బి–2), రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. కృష్ణ,ఎల్.గోపీనాథ్, ఎం.రాజా, పరిపాలనాధికారి దుర్గా ప్రసాద్, పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.మాణిక్యాల రావు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా ఉత్తమ ఆయుష్ వైద్యాధికారిగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్



**(క్రైమ్ కౌంటర్ )(నాయక్ )(రాజుపాలెం)**నరసరావుపేట నందు ఎనిబది 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కోట నెమలిపురి గ్రామంలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల యొక్క డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారికి జిల్లాలో అనేక వైద్య శిబిరాలు నిర్వహించడం ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించడం యోగా శిబిరాలు నిర్వహించడం సీజనల్ వ్యాధుల పైన మరియు పండ్ల మొక్కలు వాటి ప్రాముఖ్యత అనేక ఆర్టికల్స్ రాయడం వలన ప్రాంతీయ ఉపసంచాలకులు ఎం శేఖర్ రాజు గుర్తించి కలెక్టర్కి అవార్డు గురించే వారిని ఎన్నిక చేసినారు ఈరోజు జరిగిన 80 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ ఆయుష్ వైద్యాధికారిగా పౌరసరాపరాలు శాఖ నాదెండ్ల మనోహర్ మరియు గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు మరియు జిల్లా కలెక్టర్ కృత్తికాశుక్ల మరియు జిల్లా పోలీస్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో ఉత్తమ వైద్యాధికారిగా ప్రశంస పత్రం అందుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు వలన నాపై ఇంకా బాధ్యత పెరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సూచన ప్రకారం ప్రజలకు ఆయుష్ సేవలను విస్తరిస్తానని ఏ అవార్డుకు నాకు సహకరించిన ఆయుష్ డిపార్ట్మెంట్ ఉద్యోగస్తులందరికీ మరియు మండలంలోని అన్ని శాఖల ఉ ద్యోగస్తులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ నేను ఏ జిల్లాలో పనిచేసిన ఏ డిస్పెన్సర్ లో పనిచేసిన సేవా భావంతో చేస్తూ ప్రతిచోట ఉత్తమ వైద్యాధికారిగా అవార్డులు తీసుకోవడం జరిగిందని నన్ను ప్రోత్సహించిన నా తల్లిదండ్రులకు పాదాభివందనాలు మా కుటుంబ సభ్యులు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు మరియు ఆయుష్ శాఖ ఆయుర్వేదం గురించి వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు యోగా శిబిరాలు సీజనల్ వ్యాధులు పండ్లు మొక్కలు వాటి ఉపయోగాలు పైన ప్రతిరోజు ఏదో ఒక పేపర్లో మరియు ఎలక్ట్రానిక్స్ మీడియాలో వచ్చేటట్లు చేసిన పత్రిక మిత్రులందరికీ మరియు ఎలక్ట్రానిక్స్ ప్రింట్ మీడియా మిత్రులందరికీ పేరుపేరునా ఆయుష్ శాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను మీ డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి

# కటారిపాలెంలో భారీ చోరీ.. రూ.35 లక్షలు మాయం



**వేటపాలెం, ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్):** మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని కటారిపాలెంలో భారీ చోరీ జరిగింది. కటారి నరసింహారావు ఇంట్లో భద్రపరిచిన సుమారు రూ.35 లక్షల నగదు చోరీకి గురైంది. వ్యవసాయ భూమి విక్రయం ద్వారా వచ్చిన నగదులో కొంత మొత్తాన్ని కుమార్తెలకు పంపిణీ చేసి, మిగిలిన నగదును ట్రంకు పెట్టెలో భద్రపరిచినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నరసింహారావు తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు నగదు భద్రపరిచిన ట్రంకు పెట్టెను పరిశీలించారు. శనివారం ఉ దయం లేచి ఇంట్లోకి వెళ్లి చూడగా ట్రంకు పెట్టె కనిపించకపోవడంతో బంధువులు, ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించారు. పరిసర ప్రాంతాల్లో గాలించిన అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న చీరాల రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు పరిసర ప్రాంతాల్లో గాలించగా, ఇంటికి సమీపంలోని చెట్ల పొదల్లో ట్రంకు పెట్టె లభ్యమైంది. అయితే అందులోని నగదు మాత్రం కనిపించలేదు. ఇంటికి సంబంధించిన వ్యక్తులే చోరీకి పాల్పడ్డారా? లేక బయటి వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ టీం సిబ్బంది ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించారు. చోరీ జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల్లో సంచరించిన అనుమానాస్పద వ్యక్తుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నరసింహారావుకు ఐదుగురు కుమార్తెలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భూమి విక్రయం ద్వారా వచ్చిన నగదులో కొంత మొత్తాన్ని కుమార్తెలకు ఇచ్చిన అనంతరం మిగిలిన నగదును ఇంట్లో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. భారీ మొత్తంలో నగదు చోరీకి గురవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. కటారిపాలెంలో ఇంత భారీ స్థాయిలో చోరీ జరగడం అరుదని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో కలకలం రేగింది. చోరీకి పాల్పడిన వ్యక్తులు ఎవరనేది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# నరసరావుపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్. ఎమ్మెల్యే. చదలవాడ.

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట. ఇంచార్జ్.జి.ఎం. కె.గాంధీ.)–**నరసరావుపేట నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట కలెక్టరేట్ లో జరిగిన జెండా వందన కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరా,ఆహార వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో కలయతిరిగి పరిశీలించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం లో నరసరావుపేట ఎం పి. లావు శ్రీ కృష్ణ దేవరాయలు,ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు,కలెక్టర్ కృత్తిక శుక్ల, జాయింట్ కలెక్టర్ సంజన సిన్హా, అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన, ప్రభుత్వ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నరసరావుపేట ఆర్డీవో,తహసీల్దార్,పురపాలక,



ఏరియా వైద్యశాల, ఎస్ఎస్ఎన్ కళాశాల, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించి,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అరవిందబాబు



పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు,సిబ్బంది, ప్రజలు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి. పులిమెల మాణిక్యం .** పల్నాడు జిల్లా,దుర్గి మండలం ఆత్మకూరు గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయితీ అభివృద్ధి అధికారి మారం రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ విద్య కార్యదర్శి పాదం విజయ్ కుమార్,కేలం ఆదినారాయణ,శ్రీలక్ష్మి పద్మజ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత దేశ స్వతంత్రియ ఉద్యమం మరియు దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి బాధ్యతపై ప్రసంగించారు. పంచాయతీ అభివృద్ధి అధికారి మారం రామకృష్ణ జాతీయ జెండాను ఎగురవేసి జెండాకు వందనం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వీట్లు పంపిణీ చేశారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని నిర్వహించారు గ్రామ అభివృద్ధి తో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బృంగా లింగయ్య,పేరువాళ్ళ ఏసోబు,మాచర్ల మదర్ కేలం ఆదినారాయణ,మూతినేని పుల్లయ్య,చిత్తులూరి రామారావు,స్వర్ణ గ్రామం సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలను నిస్మరించుకుందాం కోటేశ్వరరావు





**క్రైం కౌంటర్ కోటేశ్వరావు పెదకూరపాడు నియోజకవర్గం :** స్వాతంత్ర సమరయోధులు మహనీయులు త్యాగాలను నేటి పౌరులు ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని క్రైం కౌంటర్ కోటేశ్వరరావు శనివారం అన్నారు. సత్తనపల్లి లోని క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక కార్యాలయం ఆవరణలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కోటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ కె. వరప్రసాద్, న్యాయవాది జొన్నలగడ్డ విజయకుమార్, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం



క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట.(ఇంచార్జ్.జి ఎం.కె. గాంధీ.-)మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నిర్వహించిన పలు రకాల ఆటల పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వాహకులు ఘనంగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వంకాయలపాటి రవి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను ప్రోత్సహించేందుకు తమ ట్రస్ట్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వల్లేపు నాగేశ్వరరావు, విజయ్, రామయ్య తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కానిస్టేబుల్ ఆర్. రాజశేఖర్‌కు ప్రశంసా పత్రం



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ శ్రీసిటీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన శ్రీసిటీ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ ఆర్. రాజశేఖర్‌కు ఘనమైన గుర్తింపు లభించింది.తిరుపతి జిల్లాలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌరవనీయులైన తిరుపతి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ సమక్షంలో కానిస్టేబుల్ ఆర్. రాజశేఖర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం, క్రమశిక్షణతో పాటు పోలీస్ శాఖకు అందించిన సేవలను గుర్తిస్తూ ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఆర్. రాజశేఖర్‌ను పోలీస్ అధికారులు, సహచర సిబ్బంది అభినందించారు. శ్రీసిటీ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావడంపై పలువురు ప్రశంసలు కురిపించారు.

## అభినందనలు.అభినందనలు -- గర్వకారణమైన ఘనత



క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా.... ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ప్రజాసేవలో విశేషంగా సేవలందించినందుకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి ,కి జిల్లా కలెక్టర్ , చేతుల మీదుగా "ఉత్తమ సేవా వార్డు" పురస్కారం అందుకోవడం ఎంతో గర్వకారణం. సేవే లక్ష్యంగా, సమాజమే కుటుంబంగా భావిస్తూ అందిస్తున్న సేవలకు లభించిన ఈ గుర్తింపు మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని అందిస్తుంది. ఈ గౌరవం గుంటక సుబ్బారెడ్డి గారికే కాకుండా, మానవతా సేవా సంస్థలోని ప్రతి సేవాభావి సభ్యునికీ దక్కిన గౌరవం. మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు. ఈరోజు కార్యక్రమంలో కార్యదర్శి అన్నారాము, అనుముల ఆంజనేయులు, ఆర్ కే జి ,బచ్చు సుబ్రహ్మణ్యం ,గోరంట్ల చిన్న వెంకట్ రెడ్డి , కలవ భాస్కర్ ,కందగట్ల శ్రీనివాసరావు ,టీవీ బ్రహ్మం ,పరుచూరి శంకర్రావు, తన్నీరు వెంకటరమణ, ఊటుకూరు సుబ్రమణ్యం మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు....

## కె.వి.బి.పురం మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పాల్గొన్న కోనేటి ఆదిములం



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ గౌరవ సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కె.వి.బి.పురం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పలు విద్యాసంస్థల్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం కె.వి.బి.పురం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం 8:30 గంటలకు జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆదిమూలం గారు, అనంతరం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

8:45 గంటలకు మోడల్ స్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

9:00 గంటలకు కేజీబీవీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.

అనంతరం ఉదయం 10:00 గంటలకు కె.వి.బి.పురం జూనియర్ కళాశాలలో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని వాటిని ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు, ప్రజాప్రతినిధులు రామాంజనేయులు నాయుడు, గోపినాథ్ రెడ్డి, జయరాం రెడ్డి, డా. పి. రమేష్, బాలాజీ, తలారి అయ్యప్ప, అధికారులు, ఎంపీడీవో, ఎంఈఓ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.జాతీయ పండుగ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి.

## శ్రీ సరస్వతి హై స్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఎద్దవడుగూరు, ఆగస్టు క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి హై స్కూల్ నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిఐ నరేందర్ రెడ్డి, ఎస్సై రాఘవేంద్రప్ప గారు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.పిల్లలు ఉత్సాహంగా స్వాతంత్ర్యోద్యమ నాయకుల మరియు భారత మాత వేషధారణలో వచ్చి దేశభక్తి గీతలు,నృత్యాలు మరియు నాటికలు వేసి చూపరులను ఆకట్టుకున్నారు.చిన్న పిల్లలు స్పష్టంగా ఇంగ్లీషులో దేశ స్వాతంత్ర్యం గురించి మాట్లాడిన విధానం ఆర్చర్యానికి గురిచేసింది.విద్యార్థులను సిఐ నరేందర్ రెడ్డి, ఎస్సై రాఘవేంద్రప్ప మరియు పాఠశాల కరస్పాండెంట్ మారుతి ప్రసాద్ గారు అభినందించి రేపటి భారతదేశం అన్ని రంగాల్లో ముందుండాలి అంటే నేటి విద్యార్థులే క్రమశిక్షణతో చదువుపై పూర్తి శ్రద్ధ వహించాలని పిల్లలకు సూచించారు.అనంతరం 450 అడుగుల అతి పెద్ద జాతీయ జెండాను గ్రామంలో విద్యార్థులు ర్యాలీగా వెళ్లి ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,పీఆర్వో కృష్ణ, హెచ్ఎం వినయ్,విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



క్రైం కౌంటర్ ప్రతినిధి ఉలవపాడు, మండలం లోని మన్నేటికోట గ్రామపంచాయతీ లో 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అమృత సరోవర్ కుంట వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ చిన్నయ్య మాట్లాడుతూ 2047 సంవత్సరాని కల్లా భారతదేశం వికసిత్ భారత్ గా అభివృద్ధి చెందాలని చెప్పారు స్వర్ణ ఆంధ్ర రాష్ట్రంగా అభివృద్ధి చెందాలని ప్రధానమంత్రి ముఖ్యమంత్రి కలలుకన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలనితెలియజేశారు ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా పయనించాలని తెలియజేయాలని కోరారు. వి బి జి రాంజీ పథకంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పనిచేయాలని శ్రామికులకు తెలియ జేశారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ చిన్నయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ పున్నయ్య గ్రామ పెద్దలు,నాయకులు పాల్గొన్నారు

## పి. ఉషారాణికి 'ఉత్తమ తహసీల్దార్' పురస్కారం..!!



పెద్దవడుగూరు ఆగస్టు 15 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండలం కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ పి. ఉషారాణికి ప్రతిష్టాత్మక 'ఉత్తమ తహసీల్దార్' పురస్కారం లభించింది. రెవెన్యూ శాఖ పరిధిలోని విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శాంతిభద్రతల పర్యవేక్షణ, భూ వివాదాల పరిష్కారం మరియు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ఆమె కనబరిచిన అంకితభావాన్ని ఉన్నతాధికారులు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు స్థానికులు ఉషారాణి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు..

## జవాన్ కుటుంబాన్ని పరామర్శించిన.. ఆకుపాటి వెంకటేష్





వరికుంటపాడు/పామూరు, ఆగస్టు 15, క్రైం కౌంటర్ (ఏడుకొండలు) వరికుంటపాడు మండలం తోటలచెరువుపల్లికి చెందిన జవాన్ పగడాల రవి అదృశ్యమై 26 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ లభించని ఆచూకీ ,జవాన్ ఆచూకీ కోసం పోలీస్ స్టేషన్లు, రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆవేదన చెందుతున్న కుటుంబ సభ్యులు.తన భర్త, కొడుకు ఆచూకీ త్వరగా కనిపెట్టాలని ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు జనవాణిలోనూ ఫిర్యాదు చేసిన జవాన్ కుటుంబం. ఇటువంటి సమయంలో బాధితులకు అండగా నిలిచేందుకు తోటలచెరువుపల్లిలోని జవాన్ కుటుంబాన్ని నేడు పరామర్శించిన పలువురు ముఖ్య నాయకులు. శనివారం రాయల్ పీపుల్ ఫ్రెంట్ వ్యవస్థాపకులు తిరుమలశెట్టి శేఖర్ రాయల్, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ తదితర కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## – తిరుపతి పరేడ్ లో శ్రీసిటీ శకటానికి ప్రథమ బహుమతి





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి :::కె రాఘవ**
**శ్రీసిటీ, ఆగస్టు 15,** శ్రీసిటీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీసిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.వి.శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళు లర్పిస్తూ, పారిశ్రామిక అభివృద్ధికి సురక్షితమైన, భద్రమైన వాతావరణం ఎంతో కీలకమని అన్నారు. శ్రీసిటీలో భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల భాగస్వాములు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని సెక్యూరిటీ అండ్ విజిలెన్స్ విభాగం ఏజీఎం రమేష్ స్వాగత ప్రసంగంతో ప్రారంభించగా, కస్టమర్ రిలేషన్స్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. వేడుకల్లో భాగంగా, జ=జూ కేటరింగ్ సంస్థకు చెందిన కుమారేశన్కు ప్రశంసా పురస్కారం అందజేశారు. అనారోగ్యానికి గురైన ఓ ఉద్యోగిని సకాలంలో ఆసుపత్రికి తరలించేందుకు ఆయన అందించిన సహాయాన్ని గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. అదేవిధంగా, భద్రత, హౌస్కీపింగ్, ల్యాండ్స్కేపింగ్ విభాగాలకు చెందిన 35 మంది సిబ్బందితో పాటు స్థానిక పోలీసు సిబ్బందికి వారి ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వేడుకల్లో పరిసర గ్రామాల ప్రజలు కోలాటం, సంప్రదాయ నృత్యాలు ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకోగా, శ్రీసిటీ జూ= కార్యక్రమాల ద్వారా నైపుణ్య శిక్షణ పొందుతున్న చెవిటి మరియు వినికిడి లోపం ఉన్న యువత ఇండియన్ సైన్ లాంగ్వేజ్ లో చేసిన జాతీయ గీతాలాపన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంకా శ్రీసిటీలోని పారిశ్రామిక సంస్థలు, విద్యా సంస్థల్లోనూ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో 17 ప్రభుత్వ పాఠశాలలు, 14 అంగన్వాడీ కేంద్రాలు కూడా భాగస్వామ్యమయ్యాయి. దేశభక్తి, సామాజిక బాధ్యత, సమగ్ర అభివృద్ధి స్ఫూర్తిని చాటుతూ జరిగిన ఈ వేడుకలు శ్రీసిటీ సమాజంలో ఐక్యతా భావాన్ని మరింత బలోపేతం చేశాయి.

శ్రీసిటీ శకటానికి ప్రథమ బహుమతి

తిరుపతిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్లో ూ్రా××జ ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీసిటీ శకటానికి ప్రథమ బహుమతి దక్కింది. బహుమతిని అందజేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడంలో, భారీగా ఉపాధి అవకాశాలను కల్పించడంలో, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడంలో శ్రీసిటీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రశంసించారు.

కాగా శ్రీసిటీలోని విభిన్న పారిశ్రామిక, తయారీ రంగాలను ప్రతిబింబించేలా శకటాన్ని రూపొందించారు. ఇందులో మెట్రో కోచ్, కోబెల్కో ఎస్కలేటర్, ఇసుజు కారు, ఎయిర్ కండిషనర్లు వంటి ఉత్పత్తుల నమూనాలను ప్రదర్శించారు. వీటి ద్వారా శ్రీసిటీలో విస్తరించిన వైవిధ్యభరితమైన తయారీ పర్యావరణ వ్యవస్థతో పాటు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి శ్రీసిటీ అందిస్తున్న తోడ్పాటును చాటిచెప్పారు.

ప్రథమ బహుమతి సాధించినందుకు ూ్రా××జ, జిల్లా పరిశ్రమల కేంద్రం (ణ×జ) మరియు శ్రీసిటీ బృందాన్ని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, దేశ నిర్మాణంలో తమ వంతు పాత్రను మరింత బలోపేతం చేసేందుకు శ్రీసిటీ సమాజం, పరిశ్రమలు, భాగస్వాములు పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

01, 02, 03 – శ్రీసిటీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల దృశ్యాలు
04 – సైన్ లాంగ్వేజ్ లో జాతీయ గీతం ఆలపిస్తున్న బధిర యువత
05 – తిరుపతి పరేడ్ లో శ్రీసిటీ శకటాన్ని వీక్షిస్తున్న మంత్రి, కలెక్టర్

## పాదిలి ఎస్ వి కే పి డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కళాశాలలో, కళాశాల ప్రెసిడెంట్ అండ్ కరెస్పాండెంట్ జి.సి. సుబ్బారావు , జెండాను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మద్దాలి. కేశవరావు గారు అలాగే ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరావు (గాచీ=)ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి .రామకోటయ్య ,కంప్యూటర్ లెక్చరర్ ఎ. కృష్ణంరాజు, కామర్స్ లెక్చరర్ జి .రమేష్ బాబు, కే. వాసు, పి .రమణయ్య ,ఎం. ఎల్. ఎస్ .ప్రమీల రాణి. కె .వెంకటేశ్వర్లు, డి. మాధరావు,ా.కోటి తదితర అధ్యాపక బృందం పాల్గొనడం జరిగినది. కార్యక్రమం అనంతరం స్వీటు, మరియు హాట్ పంపిణీ చేయడం జరిగినది .తదుపరి ఈ కార్యక్రమం ముగించబడినది.....

## కలెక్టరేట్లో నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్..



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....**మార్కాపురం కలెక్టరేట్లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన ఆర్వో వాటర్ ప్లాంట్ ను జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్లో త్రాగునీటి సౌకర్యార్థం యూనియన్ బ్యాంక్ రీజనల్ అధికారులు ఈ ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటుకు ముందుకు రావడం ఎంతో సంతోషదాయకమన్నారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇలా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎం. వెంకట శివరామిరెడ్డి, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ యూనియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ దయాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.....

## ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకుంటున్న.. ఎస్సై ఎస్ ఐ కె అనుక్



**పామూరు, ఆగస్టు 15, క్రైం కౌంటర్ (ఏడుకొండలు)** పామూరు మండల ప్రజలకు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు పామూరు ఎస్సై అనుక్ కు దేశ 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ఉత్తమ సేవా ప్రశంసా పత్రం ను జిల్లా కలెక్టర్ విజయ సునీత మరియు మార్కాపురం ట్రైని ఓ ఎస్ డి మిశ్రా చేతుల మీదుగా అందజేశారు.

## గాంధీ నెహ్రూలపై అవమానకర వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ పై చర్యలు తీసుకోవాలి..



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతీయ నాయకులు జాతిపిత మహాత్మా గాంధీ,మొట్టమొదటి దేశ ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ పై మగధ యూట్యూబ్ ఛానల్ లో అవమానకర వ్యాఖ్యలు చేసి వాటిని సోషల్ మీడియా లో ప్రచారం చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ తీవ్రంగా ఖండించారు..ఈ అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై శనివారం న పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ చేశారు..ఈ నేపధ్యంలో కాంగ్రెస్ నేత సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం రోజున స్వాతంత్రం కోసం అహర్నిశలు శ్రమించిన జాతీయ నాయకులపై ఇటువంటి అవమానకర వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని తెలిపారు..భావ ప్రకటన స్వేచ్ఛ ముసుగులో ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యానించడం చట్ట విరుద్ధమన్నారు..గాంధీ,నెహ్రూ లను దేశద్రోహులని అనడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అసహనానికి గురయ్యారని తెలిపారు..భవిష్యత్తులో గాంధీ నెహ్రూ లపై ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను సయ్యద్ జావీద్ అన్వర్ కోరారు..ఈ కార్యక్రమంలో సయ్యద్ జావిద్ అన్వర్ వెంట మార్కాపురం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మాజీ పట్టణ అధ్యక్షులు ఇస్మాయిల్ శ్రీనివాసులుపలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.....

## పేదవాడిఆకలి తీరుస్తున్నడాక్టర్ మల్లికార్జునరెడ్డి





**పామూరు, ఆగస్టు 15, క్రైం కౌంటర్ ( ఏడుకొండలు)**40 వారాలు సంవత్సరకాలం నుంచి పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రతి శనివారం ఒక ఉద్యమంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న మల్లికార్జునరెడ్డి సూపర్ స్పెషల్టీ రవణమ్మ మెమరీయల్ టెస్ట్ అది నేత డాక్టర్ పొలిమేర మల్లికార్జునరెడ్డి అభినందనీయులని పలువురు పేదలు సామాజిక కార్యకర్తలు మేధావులు ప్రజలు ప్రశంసిస్తున్నారు సమాజంలో ఏ ఒక్కరూ పనిచేయని కాలంలో సంవత్సరం కాలం నుండి ప్రతి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతినిత్యం 500 నుంచి 700 మంది వరకు నిరుపేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చెప్పు దగ్గర విషయం అంతేగాకుండా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రతినిత్యం ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు అన్ని రకాల వైద్య సేవలు అందించడం గమనియం రాజకీయంగా తనకంటూ గుర్తింపు సాధించాలని ఉద్దేశం వేరైనా ప్రస్తుతం పొలిమేర మల్లికార్జునరెడ్డి చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరు ప్రసాదించాల్సిందే మారుమూల ప్రాంతాల్లో సైతం తన తల్లి రమణమ్మ స్ఫూర్తితో పేదలకు తన వంతు విధిగా వైద్య సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో చేస్తున్న కృషి ప్రతి ఒక్కరు అభినందించాల్సిందే

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** తర్లుపాడు మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ శిరీష, ఎంపీడీఓ కార్యాలయం లో డిప్యూటీ ఎంపీడీఓ రాఘవరావు, విద్యాశాఖ కార్యాలయం లో యం ఈ ఓ సుజాత, పోలీస్ స్టేషన్ ఎస్ ఐ బసవరాజు, విద్యుత్ శాఖ కార్యాలయం లో ఏఈ హనుమా నాయక్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ హరీష్ జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం స్వాతంత్ర సమర యోధుల గురించి వారి త్యాగాల గురించి స్మరించుకున్నారు....

## ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**శతవసంతాల విద్యావనం జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల.. మార్కాపురం వేదికగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మంకు ఏడుకొండలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు..ఉపాధ్యాయులు స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి తమ జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునే రీతిలో సత్ ప్రవర్తన.. దేశ భక్తి.. పెద్దల పట్ల గౌరవం..జీవన నైపుణ్యాలను సంతరించుకునే రీతిలో తమ విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.. సిబ్బంది.. విద్యార్థులు పాల్గొన్నారు..

# 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టి.డి.పి. సీనియర్ నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి





ఏలూరు జిల్లా ముదినేపల్లి ::::: క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::: 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టి.డి.పి. సీనియర్ నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి పెదపాలపర్రు ఈదర శోభనాద్రి చౌదరి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఎస్.కె లతీఫ్ పాషా, చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జెండా వందన కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. తహసిల్దార్ లతీఫ్ పాషా మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం తో స్వాతంత్ర పోరాటాన్ని నాటి భారతీయులు అందరూ ఒకటిగా అన్నదమ్ములు అక్క చెల్లెలుగా కలిసి బ్రిటిష్ తెల్లదొరలను భారతదేశం నుండి తొలివేశారని, నేటికీ 79 సంవత్సరాల పూర్తి చేసుకుని 80 వ సంవత్సరంలో అడుగు పెట్టామని నాటి మహనీయులను స్మరించుకుంటూ స్వాతంత్రాన్ని తీసుకొచ్చి బానిస బ్రతుకుల చెర నుండి విముక్తి కల్పించిన ఆ మహనీయులకు నివాళులర్పిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తారీకు స్వాతంత్ర దినోత్సవాన్ని మహనీయులను తలుచుకొంటూ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నివాళులర్పిస్తున్నామని, భారతదేశం మొత్తం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, అన్ని కుల మతాలను ఒక్కటిగా చూసే దేశం భారత దేశమేనని నేటి బాలలైన మీరు రేపటి పౌరులుగా మంచి ఉన్నత స్థాయిని సాధించాలని, విద్యార్థులు దశలో ఉన్న మీరు తల్లిదండ్రులను గురువులను పెద్దలను గౌరవిస్తూ సమాజానికి మంచి చేస్తూ జీవించాలని, అన్నారు. ఆనాటి బ్రిటీష్ తెల్లదొరలను గడగడలాడించిన ఎందరో మహనీయులను తలుచుకుంటూ దేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చి బానిస బతుకుల చెరలను తొలగించి మనకి స్వేచ్ఛ,స్వతంత్రం అందించిన ఆ మహనీయులను తలచుకుంటూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, మా పూర్వీకులు కట్టిన ఈ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు వివిధ దేశాలలో రాష్ట్రాలలోనూ గ్రామాలలోనూ వివిధ కొలువులలో పనిచేస్తూ, గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని, పూర్వపు విద్యార్థులైన ఎలిశెట్టి సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం వారి భర్త సూర్యనారాయణ గత సంవత్సరం పదో తరగతి పరీక్షలలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థిని రుకియా విద్యార్థి విజయ్ ల ఇరువురికి ఐదువేల రూపాయలు చొప్పున నగదును పారితోషకంగా అందించారు. ఖమ్మం వాస్తవ్యులు డాక్టర్ బొప్పన దుర్గా సురేష్, డాక్టర్ జ్వలిత విద్యార్థిని రుకియా కి విద్యార్థి విజయ్ లకు 5000 రూపాయలు చొప్పున నగదు బహుమతిని మెమెంటో సర్టిఫికెట్లను అందించారు 1967–68 సంవత్సర పూర్వపు విద్యార్థులు చల్లగుళ్ళ శేషగిరి, మాడుగుల పూర్ణచంద్రరావు, బొప్పన వెంకట రామారావు,బి.వి.ఆర్. ప్రసాద్, బొప్పన నరసింహారావు, కలిసి పాఠశాలలో 1,16,000 డిపాజిట్ చేసిన వడ్డీని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఫస్ట్ సెకండ్ వచ్చిన విద్యార్థిని,విద్యార్థులకు నగదును అందించారు ఎలిశెట్టి నాగేశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు 12 వేల రూపాయల నగదు పై వచ్చిన వడ్డీని పదవ తరగతిలో మొదటి రెండవ స్థానం వచ్చిన విద్యార్థిని, విద్యార్థికి నగదును పారితోషకం అందించారు వై.వి.వి. ఎస్. ప్రసాద్ కుటుంబీకులు డిపాజిట్ చేసిన 6000 పై వచ్చిన వడ్డీ నగదు పదోతరగతి మొదటి బహుమతి వచ్చిన విద్యార్థినీ,విద్యార్థికి నగదు పారితోషిగా అందించారు. ప్రతి సంవత్సరం పాఠశాల నందు తొంబై మార్కులు వచ్చిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మార్కులు వచ్చిన విద్యార్థిని,విద్యార్థులకు ఉత్తమ విద్యార్థులుగా పరిగణలోకి తీసుకుని ఇంగ్లీషు మరియు సైన్స్ బోధించే అధ్యాపకులు మెమొంటోలను బహుమతిగా అందించారు. లెక్కలలో అత్యధిక మార్కులు వచ్చిన ఒక విద్యార్థికి లెక్కల మాస్టారు ఫైల్ ను గిఫ్ట్ గా అందించారు. సోషల్ లో ఆరుగురు విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు పోషకా అందించారు. హిందీ అధ్యాపకులు పాఠశాలలో నిర్వహించే ప్రోగ్రాం మెటీరియల్ ను బహుకరించారు. తెలుగులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఐదుగురు విద్యార్థులకు తెలుగు అధ్యాపకురాలు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదును అందజేసారు. విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత విద్యలను అభ్యసించాలని సంఘంలో గౌరవంగా ఉన్నతంగా జీవించాలని రిటైర్డ్ డైట్ ప్రిన్సిపల్ మరియు మాజీ డి.వై.ఇ.వో. గన్నమనేని వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ రాజేశ్వరి, మరియు అధ్యాపకులు ఆగష్టు 15వ తారీకు స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకొనుట గురించి తమ తమ సందేశాలను విద్యార్థినీ,విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం దేశ స్వాతంత్రం కోసం పోరాడి భరతమాతకు వందనాలు నడిపిస్తూ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఘంటా రాకేష్ కుమార్, సహకార సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ పల్లపోతు ప్రసాద్, స్కూల్ చైర్మన్, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు,,, అనంతరం శ్రీ లక్ష్మీనరసింహారాయ ప్రాథమిక సహకార సొసైటీ బ్యాంకు నందు చైర్మన్ బొప్పన లక్ష్మీనరసింహారావు డైరెక్టర్ ప్రసాద్ లతో కలిసి బ్యాంకు ఉద్యోగస్తులతోనూ, గ్రామ నాయకులతో కలిసి జండా వందన కార్యక్రమంలో చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి పాల్గొని జండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వృక్షో రక్షతి రక్షితహాశీ అనే నినాదంతో ఎన్డీఏ కూటమి పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని పిలుపునిస్తూ ప్రతి ఒక్కరూ ప్రాణాధారమైన మొక్కల నాటి సంపదను ప్రాణవాయువును సృష్టించాలని చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి పిలుపునిచ్చారు

# ఉత్తమ సేవా పథకం అవార్డు అందుకున్న ఇబ్రహీంపట్నం సిఐ ఏ.సుబ్రమణ్యం



ఏపీ,విజయవాడ,ఆగస్టు 15(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని బసవ పున్నయ్య స్టేడియంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సిఐ ఏ.సుబ్రమణ్యంకు "ఉత్తమ సేవా పథకం" అవార్డును ప్రదానం చేశారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎన్.రాజశేఖర్ సమక్షంలో సిఐ సుబ్రమణ్యంను ఘనంగా సత్కరించారు.

విధి నిర్వహణలో ఆయన చూపిన చిత్తశుద్ధి, ప్రజా సేవ పట్ల నిబద్ధత, శాంతి భద్రతల పరిరక్షణలో కనబరిచిన సమర్థతకు గాను ఈ అవార్డు దక్కింది. సిఐ సుబ్రమణ్యం అందుకున్న ఈ ఘనతపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే వసంతకు ప్రజా ప్రెస్ క్లబ్ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసిన క్లబ్ సభ్యులు



ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం,ఆగస్ట్ 15(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్): ప్రజా ప్రెస్ క్లబ్ మొదటి వార్షికోత్సవం ఆహ్వాన పత్రికను మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కు క్లబ్ సభ్యులు అందజేశారు. నేతాజీ సైనిక స్కూల్ వద్ద ఆయనను స్వయంగా కలిసి సభ్యులు తమ వార్షికోత్సవాన్ని రావాలని ఆహ్వానించారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ తప్పకుండా మీ వార్షికోత్సవానికి వస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు అడపా శివకృష్ణ, ప్రధాన కార్యదర్శి చల్లా రవీంద్ర, కోశాధికారి మెరుగుమాల రాఘవులు, ఉపాధ్యక్షులు టంగుటూరి శ్రీనివాస్, దర్శనపు దిలీప్, సహాయ కార్యదర్శి దాసి ప్రతాప్ కుమార్, మీడియా కో ఆర్డినేటర్ పల్లె నరేష్, సభ్యులు వేముల నాగరాజు, కాలగడ్డ మనోహర్, బి. వంశీ, ఏపీడబ్ల్యూ జె ఎఫ్ నాయకులు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎండి పుల్లారెడ్డి చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకున్న ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు






ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీ సీపీడీసీఎల్ డిస్కమ్ పరిధిలో ఉన్న జిల్లాలో విద్యుత్ శాఖ డిస్కమ్ లెవెల్ లో ఉత్తమ ఆపరేషన్ సర్కిల్ గా ఒంగోలు ఎంపిక అయిశీది .ఇందులో భాగంగా కట్టావెంకటేశ్వర్లు ఎస్సీ ఏపీసీపీడీసీల్ సీఎండీ గర్రైన పుల్లారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సర్కిల్ గా ఎంపికైన సందర్భంగా అవార్డును తీసుకోన్నారు.

ఇందులో భాగంగా జిల్లా స్థాయి ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది సంతోషాన్ని వ్యక్తపరిస్తూ శుభాకాంక్షలనుతెలియజేశారు .వలెటివా రి పాలెం సెక్షన్ ఆఫీసులో సెక్షన్ ఇంజనీర్ విద్యుత్ సిబ్బందితో బెస్ట్ సర్కిల్ గా అవార్డు రావడానికి దిక్సూచిగా నిరంతరము కష్టపడుతూ క్రింది స్థాయి ఇంజనీర్లకు సూచనలను ఇస్తూ విద్యుత్ శాఖలో ఒంగోలు సర్కిల్ ముందుస్థాయిలో నిలబెట్టినందుకు కట్టా వెంకటేశ్వర్లు కు శుభాకాంక్షలను తెలుపుతూ విద్యుత్ సిబ్బందితో కలిసి స్వాతంత్ర దినోత్సవం రోజున కేక్ కట్ చేసి ఆనందభాష్పాలతో పాలుపంచుకున్నారు.

# వెట్టిచాకరితో నష్టపోయిన కూలీల మధ్య వేడుకలు కలెక్టర్ రాజబాబు



ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు,పిల్లలతో కేక్ కట్ చేయించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వెట్టి చాకిరి అనేది నేరమైనది , దానిని ప్రోత్సహించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు అన్నారు.అల్లూరు గ్రామంలో పర్యటించి వెట్టి చాకిరి బాధితులను పరామర్శించి వారి సార్ధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు .అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్టి చాకరి గురైన వారికి ప్రభుత్వం. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ అండదండగా ఉంటుందన్నారు. వారి పిల్లలకు స్కూలుకు పంపడం , ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు బ్యాంక్ అకౌంట్ తెరిపించడం వంటివి మంజూరు తదిత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. వారి పిల్లలు మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వం దానికి ప్రోత్సాహకం అందిస్తుందన్నారు. గతం తాలూకు అవచనీయ సంఘటనలు మరిచి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు.ఆత్మగౌరవం ఎంతో అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో ముందుకు సాగడానికి ఎలా ఎదగాలి అనే దానిపై దృష్టి సారించాలి అన్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వారితో పాటుగా ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చాలా మానవతా దృష్టితో ఉన్న మనిషిని మరియు మంచి హృదయం గల మనిషిని ఆయన కొనియాడారు. వేడుకలను వెట్టి చాకిరీ కూలీలతో పంచుకోవాలని ఆమె ఆశయం గొప్పదని నేను కూడా పాలు పంచుకోవడం జరిగింది అన్నారు. జిల్లాలో వెట్టిచాకిరిని ప్రోత్సహించేది లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా వారికి మిఠాయి ప్యాకెట్స్ తో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు,మండల రెవెన్యూ అధికారి రామానాయుడు, జిల్లా లేబర్ ఆఫీసర్ గౌస్ బాషా ఇతరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులలో రాణించాలి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణ అరవై అడుగుల రోడ్డులోని శ్రీ చైతన్య విద్యాలయ ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ కె వి పి సాయిబాబా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని దానిని కాపాడు కోవలసిన బాధ్యత యువత భుజస్కంధాలపై వుందన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తన్నీరుమల్లిఖార్జునరావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతకాన్ని ఎగురవేసి విద్యార్థిని విద్యార్థులకు దేశభక్తిని ప్రబోధించారు. ఎందరో దేశభక్తుల త్యాగ ఫలాలను గుర్తుచేసుకొని ఉత్తమ పౌరులుగా తల్లితండ్రులకు గురువులకు దేశానికి పేరు ప్రతిష్ఠలు పెంచాలని పిలుపునిచ్చారు. మరో అతిదిగా విచ్చేసిన నారాయణం రాధాకృష్ణమాచార్యులు విజ్ఞానం తోపాటు జ్ఞానాన్ని సముపార్జించి విద్యార్థులు అన్నిరంగాలలో రాణించాలని, స్వాతంత్ర్యదినోత్సవం ఒకవేడుక కాదని మహనీయుల త్యాగాలను ముందుతరాలకు అందించే వారధి అని వివిధ రంగాల్లో రాణించి వారి త్యాగ ఫలాలను సమాజానికి పంచాలని పిల్లలకు విజ్ఞప్తి చేశారు. దేశభక్తిని ప్రబోధించే అంశాలను పాఠ్యాంశాలుగా చేరిస్తే సమాజానికి మరింత మేలు జరుగు తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభకనపరచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందచేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఆంగ్లోపాధా పాధ్యాయులు మస్తానయ్య ,వీరాంజనేయులు, శివకృష్ణ,లావణ్య, సనోవర్, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజం ను ఉక్కుపాదంతో అణచివేస్తున్న పట్టణ సబ్ ఇన్స్పెక్టర్



**మార్కాపురం జిల్లా....**పట్టణ ప్రజలు ఎప్పటి నుండో ఎదురు చూస్తూ , సమర్థుడైన పోలీసు అధికారి కోసం ఎదురు చూస్తున్న సమయంలో సమర్థుడైన పోలీసు అధికారి అయిన విశ్వనాథ రెడ్డి పట్టణానికి సబ్ ఇన్స్పెక్టర్ గా రావటం పట్ల పట్టణ ప్రజలు ముఖ్యంగా రౌడీయిజాన్ని వ్యతిరేకించే వారి కోరిక సఫలీకృతం అయింది. ముఖ్యంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో రౌడీయిజం ను రూపు మాపుతూ తన దైన పోలీస్ శైలిని ప్రదర్శిస్తూ ముందుకు సాగిపోతున్నాడు. పలు ప్రాంతాల కాలనీ లలో మందు బాబులు సైతం కొంత మేర " అలెర్ట్" అయి ప్రశాంతంగా జీవిస్తున్నట్టు తెలిసింది. ఇటీవల తోపుడు బండ్లలో కొందరు ట్రాఫిక్ ను ఉల్లంఘించి వ్యాపారం చేస్తుండగా వారిని మందలించిన సమయంలో, వారు అధికార పార్టీ నాయకుని పేరు ప్రస్తావించగా ఎస్ ఐ గారు వారితో మాట్లాడుతూ "మీరు తప్పు చేస్తూ నాయకుల పేర్లు చెప్పటం మంచిది కాదు" అని అన్నారు. తాను కర్తవ్య నిర్వహణ లో ఎటువంటి పొరపాట్లు చేయనని ట్రాన్స్ఫర్లు సహజమేనని అందుకు తాను భయపడ బోనని చెప్పటం గమనార్హం. ఏది ఏమైనా ఇటువంటి వ్యక్తులు పోలీస్ శాఖలో ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే వేదికగా నిలుస్తోందని, అందిన ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఉన్నంత వరకు రౌడీ యిజానికి చెక్ పెడుతున్నట్లు ప్రజల భావన. కొందరు ప్రజలు జేజేలు కొడుతున్నారంటే అతిశయోక్తి కాదేమో !

## మంత్రి, కలెక్టర్ స్వామి చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న డీఎం శ్రీనివాసులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలోమంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు చేతులు మీదుగా, ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు సమక్షంలో ఆర్ టి సి రాపూరి శ్రీనివాసులు సేవా పురస్కారం ప్రశంసా పత్రం అందుకున్నారు.

## జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని. పట్టణములోని టిడిపి కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోపట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు**, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో వికసిత భారత్, స్వర్ణాంధ్ర – 2047 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాబాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన 80 వ స్వాతంత్ర్యదిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ .పి.రాజాబాబు, ఎస్.పి. వి.హర్షవర్ధన్ రాజుతో కలిసి ప్రత్యేక వాహనంలో ప్రయాణించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాష్ట్రాన్ని 2047 నాటికి సుమారు రూ. 200 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటం, ప్రతి ఒక్కరి తలసరి ఆదాయాన్ని సుమారు రూ. 36 లక్షలకు పెంచటం, ఏటా 15 శాతానికి పైగా వృద్ధిరేటు సాధించడం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. ఈ దిశగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ వివరించారు. ఈ వేడుకలలో ఎంపీ. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు .బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ శ్రీ. దామచర్ల సత్యనారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్ఓ. పి. వి. రమణ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు హాజరైన స్వాతంత్ర్యసమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు, కరువది వెంకటేశ్వర్లు, గంగవరపు వందనం, ఆదిపూడి వెంకటసుబ్బారావు, గొల్లపూడి వీరాస్వామి కుటుంబ సభ్యులను మంత్రి, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ స్వయంగా వారి సీట్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి ఘనంగా సత్కరించారు.

ఆకట్టుకున్న శకటాలు, స్టాల్స్, సాంస్కృతిక ప్రదర్శనలు

వ్యవసాయ, దాని అనుబంధ విభాగాలు, పంచాయతీ, డీ. ఆర్. డీ. ఏ, డ్వామా, మెడికల్, ఎక్సైజ్ – ప్రొహిబిషన్, సాంఘిక సంక్షేమం, విద్య, ఏపీఎస్ఆర్టీసీ, గనులు – భూగర్భ వనరుల శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న పథకాలను తెలియజేసేలా ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్, మెప్మా, విద్యాశాఖ, మత్స్యశాఖ, స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డు శాఖ, ఇరిగేషన్, పరిశ్రమలు, అటవీ, కార్మిక, వ్యవసాయ, ప్రకృతి సేద్యం, పశు సంవర్ధకం శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను కూడా మంత్రి, కలెక్టర్, ఎస్పి, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్
ఆసక్తిగా వీక్షించారు. రైస్ ఇంజనీరింగ్ కాలేజ్,
డ్రీమ్స్ ఉన్నత పాఠశాల, భాష్యం ఉన్నత పాఠశాల, శ్రీ సూర్య నికేతన్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు దేశభక్తిని చాటేలా ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షించాయి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని రక్షించడంలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేసే విధానాన్ని తెలిపేలా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది.



విజేతలు వీరే..

శకటాల రూపకల్పన, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలో ప్రతిభ చూపినవారికి మంత్రి స్వామి జ్ఞాపికలను అందించారు. శకటాలలో మెడికల్, డ్వామా, వ్యవసాయ – దాని అనుబంధం శాఖలు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. డిఆర్డిఏ కు కన్సోలేషన్ బహుమతి లభించింది. స్టాల్స్ లో స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డు సచివాలయ, కార్మిక, పశు సంవర్ధక శాఖలు మొదటి మూడు స్థానాలలో నిలిచి బహుమతులు పొందాయి. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన వారిలో డ్రీమ్స్ హై స్కూల్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, శ్రీ సూర్య విద్యా నికేతన్ లకు తొలి మూడు బహుమతులు వచ్చాయి. భాష్యం స్కూల్ విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి దక్కింది. రహదారి భద్రతపై అవగాహన కల్పించిన వివిధ శాఖల సిబ్బందితో కూడిన బృందానికి ప్రత్యేక బహుమతిని ఆయన ప్రదానం చేశారు.

ప్రతిభకు పట్టం

విధుల నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేస్తూ ప్రతిభను చూపిన అధికారులకు, సిబ్బందికి, విశిష్ట సేవలు అందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు కలిపి మొత్తం 680 మందికి ప్రతిభ పురస్కారాలను ఈ వేడుకలలోప్రదానం చేశారు.

రూ. 358. 58 కోట్ల చెక్కులు పంపిణీ

డిఆర్డిఏ సభ్యులకు రూ. 325. 70 కోట్లు, మెప్మా సభ్యులకు రూ. 32. 72 కోట్ల రుణాలను, ఏపీఎంఐపి పథకంలో లబ్ధిదారులకు రూ. 16 లక్షల విలువైన బ్యాంకు చెక్కులను ఆయన అంద జేశారు

కలెక్టరేట్ లో..

ప్రకాశం భవనంలో జెసి కల్పనా కుమారితో కలిసి కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ సమగ్ర అభివృద్ధిలో మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం తన క్యాంపు కార్యాలయం, హైదర్ క్లబ్, మున్సిపల్ కార్యాలయంలో కూడా జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలను తెలిపారు.

## గోవులకుముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింస్వామి మాలకొండ దేవస్థానం గోశాల లో ముద్ద చర్మ వ్యాధికి టీకాల కార్యక్రమం జరిగిది .కార్యక్రమం కు ముఖ్య అతిధిగా మాలకొండ దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పి. శ్రీనివాసులరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది దేవస్థానం గోవులకు ముద్ద చర్మ వ్యాధి, గొంతువాపు వ్యాధులకు సకాలములో టీకాలు వేసి గోవులను వ్యాధులబారి నుండి కాపాడుతున్నదుకు పశు వైద్య సిబ్బందికి అభినందనలను తెలియజేసారు వి. వి పాలెం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. ఇ. చెన్నకేశవులు మాట్లాడుతూ గోవులకు రాయితీ పై సమీకృత దాన పశువుల బోను ఇచ్చేందుకు చర్యలను తీసుకొంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో 90 గోవులు, ఎద్దులు, దూడలకు టీకాలు వేయటం జరిగినది మండల పశు వైద్యులు డా యస్. సుధాకర్ మాట్లాడుతూ దూడలకు డివర్మింగ్ మందులను త్రాపించాలని రాయితీ పై పశు గ్రాసాల సాగు కొరకు గడ్డి జొన్నలు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం లో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ ఇరపని సత్యనారాయణ, పశు వైద్య సిబ్బంది సిబ్బంది తిరుణ్, అశోక్, వెంకటరావు, చౌడయ్య, లీల మనోహర్ దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఐసిడిఎస్ కార్యాలయము లో సీడీపీఓ ఉషారాణి ఆధ్వర్యంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం జరిగాయి. ఈ వేడుకలకు అంగన్వాడీ చిన్నారులు అంగన్వాడీటీచర్స్ సూపెర్వైసోర్స్ ఆఫీస్ స్టాఫ్ మధ్య జెండా ఎగురువేశారు 80 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియ జేశారు.

## ఘనంగా ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ



**ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నూజివీడు పట్టణంలో ఘర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగింది. 'భారత్ మాతాకీ జై' నినాదాలతో పట్టణ పురవీధులు మార్మోగాయి. అనంతరం చిన్న గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరుకున్న నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ పగడాల సత్యనారాయణ, మాజీ ఫ్లోర్ లీడర్ సీహెచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. మహాత్మా గాంధీ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్‌చంద్రబోస్ తదితర మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కోరారు. స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ సమానంగా అందినప్పుడే సంపూర్ణ స్వాతంత్ర్య స్ఫూర్తి సాకారమవుతుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా అవకాశాలు కల్పించడంతో పాటు దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు

# కళ్లకు కనిపించి.. మనసును కదిలించిన ఛాయాచిత్రాలు

## ఫొటోగ్రఫీ పోటీల్లో 27 ఉత్తమ ఫొటోలు ఎంపిక



**ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో 221 ఎంట్రీలు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, వారసత్వం, పర్యాటకం, యువత, పీ4, ఆర్థికాభివృద్ధి, సంక్షేమం, ఉత్తమ న్యూస్ పిక్చర్ విభాగాల్లో 27 ఉత్తమ ఛాయాచిత్రాలను జ్యూరీ ఎంపిక చేసింది. ఛాయాచిత్రాలు ఆలోచనలు రేకెత్తించేలా, కళాత్మక సందేశాన్ని అందించేలా ఉన్నాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సంస్కృతి, వారసత్వం, పర్యాటక విభాగంలో వైవీవీ సత్యనారాయణ, యువత, పీ4, ఆర్థికాభివృద్ధి, సంక్షేమ విభాగంలో జీవన్ రావు, ఉత్తమ న్యూస్ పిక్చర్‌లో కేవీఎస్ గిరి ప్రథమ బహుమతులు సాధించారు. మూడు విభాగాల్లో ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పలువురు ప్రోత్సాహక బహుమతులకు ఎంపికయ్యారు. ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమం

# ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** : త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.. జనగణమన నినాదంతో కళాశాల ప్రాంగణం మార్మోగింది.. దేశభక్తి సందేశాలతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకల ఆరంభంలో కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ముఖ్య అతిథి, కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్‌కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు నివాళులర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు, అతిథులందరూ ఒకే స్వరంతో జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశభక్తి ప్రతి విద్యార్థి వ్యక్తిత్వంలో భాగం కావాలని, విద్యతో సంపాదించిన విజ్ఞానం, నైపుణ్యాలను దేశాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. స్వాతంత్ర్యం మహనీయుల త్యాగఫలితమని, దానిని పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. కళాశాలలోని వివిధ క్లబ్‌లు, ఇగ్నైట్ సొల్యూషన్స్, ఐ–స్పెషియల్, జెల్లో మీడియా సంస్థల ద్వారా పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. "దేశాన్ని ప్రేమించండి.. దేశం కోసం పనిచేయండి" అంటూ విద్యార్థులకుపిలుపునిచ్చారు.ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిజాయితీ, సామాజిక బాధ్యతతో విద్యార్థులు ముందుకు సాగి, విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశ ప్రగతికి తోడ్పడాలని ఆకాంక్షించారు.అనంతరం యూనివర్సిటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల విద్యార్థులతో పాటు కోడింగ్ కాంటెస్ట్, ఎకో ది లాంగ్వేజ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టాక్ ఇన్ ఏ టిక్' పోటీల విజేతలకు డా. కె. విజయ్ శ్రీనివాస్ బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం అనంతరం పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## మంత్రి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం -సిఐ అన్వర్ భాషా



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు చేతులు మీదుగా, ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు సమక్షంలో కందుకూరు సిఐ షేక్ అన్వర్ భాష సేవా పురస్కారం ప్రశంసా పత్రం అందుకున్నారు.

## రామాయపట్నం పోర్టు ప్రాంతంలో చెట్లు నాటిన సీనియర్ సివిల్ జడ్జి కె. కె.వి.బులికృష్ణ



**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,**80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి.బులి క్రిష్ణ కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాను ఎగర వేశారు.అనంతరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కందుకూరు ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కాంపిటీషన్స్ లో విజేతలైన విద్యార్థినిలకు బహుమతులను అంద జేశారు .ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.దుర్గా కళ్యాణి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎల్.అన్నపూర్ణ , ఎ.జి.పి బి.క్రిష్ణయ్య చౌదరి, బార్ ప్రెసిడెంట్ శ్రీధర్ నాయుడు,న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, ఎమ్మెల్యే సి సభ్యులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

## లక్ష్య సాధనకు కృషి చేయాలి డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా డి.ఎస్.డిబాల సుబ్రహ్మణ్యం సబ్ డివిజనల్ కార్యాలయం లోజాతీయ జెండాను ఎగరవేసారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ విశిష్టతను మరియు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ వారి యొక్క ఆశయ సాధనకై కృషి చేస్తూ, గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ గారి విక్ సిత్ భారత్ 2047 మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యొక్క స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలు అనుగుణంగా అందరూ బాధ్యతాయుతంగా ఉంటూ లక్ష్యసాధనకు కృషి చేయాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సిఐ అన్వర్ భాషా టౌన్ స్టేషన్ ఎస్ఐ భార్గవ్ రూరల్ ఎస్సై బాలకృష్ణ సబ్ డివిజనల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రం అందుకున్న డి.ఎస్.పి బాలసుబ్రమణ్యం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ఒంగోలులో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కందుకూరు డిఎస్పి సిహెచ్ వి బాలసుబ్రమణ్యం ప్రశంసా పత్రం అందుకున్నారు. నేర నియంత్రణలో, విధి నిర్వహణలో సేవలందించినందుకు మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతులమీదుగా, కలెక్టర్ రాజాబాబు, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంసి సమక్షంలో ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలను తెలిపారు.

## మత్తు రహిత సమాజం కోసం ప్రజ్ఞా పాఠశాల పిలుపు



**ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** మత్తు పదార్థాల మహమ్మారి నుండి నేటి యువతను, దేశ భవిష్యత్తును కాపాడుకోవడమే ధ్యేయంగా ప్రజ్ఞా పాఠశాల విద్యార్థులు చైర్మన్ సూరి పవన్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు శైలజ రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో శుక్రవారం ఒక గొప్ప చైతన్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గన్నవరం ఎక్సైజ్ శాఖ ఎస్సై సిహెచ్ ఆలూరయ్య తమ సిబ్బందితో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు అమూల్యమైన జీవితాలను నాశనం చేస్తాయని, వాటికి దూరంగా ఉండి మన ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని విద్యార్థి లోకం గళమెత్తింది. మత్తుకు పూర్తిగా దూరంగా ఉంటూ, తమ ఉన్నత లక్ష్యాలకు చేరువ కావాలని, దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పిలుపునిచ్చింది.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సామూహికంగా చేసిన నినాదాలు అందరిలోనూ ఆలోచనను, స్ఫూర్తిని నింపాయి. విద్యార్థులంతా ఏకతాటిపైకి వచ్చి, తాము ఎల్లప్పుడూ విద్యకు, ఆరోగ్యానికి మాత్రమే ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, వ్యసనాలకు బానిసలు కాబోమని గట్టిగా ప్రతిజ్ఞ చేశారు. నవభారత శక్తిగా ఎదగాల్సిన యువత మత్తు వైపు వెళ్లకుండా, జ్ఞానాన్ని సముపార్జించి దేశాన్ని ఆనందమయ భారతంగా మార్చాలని విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో 'మత్తు వద్దు – ప్రగతి ముద్దు' 'ప్రజ్ఞా పాఠశాల – వ్యసన రహిత పాఠశాల' అంటూ విద్యార్థులు చేసిన ఉమ్మడి నినాదాలు మిన్నంటాయి. జీవితం ఎంతో విలువైనదని, దానిని వ్యసనాలతో వృథా చేసుకోకుండా చదువుపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజ్ఞా పాఠశాల సమాజంలో ఒక కొత్త చైతన్యాన్ని రగిలించి, వ్యసన రహిత సమాజ స్థాపనకు తన వంతు బాధ్యతను చాటుకుంది అని అన్నారు. దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గన్నవరం నిషేధిత , ఎక్సైజ్ శాఖ పరిధిలో శుక్రవారం విద్యార్థులతో కలిసి ఒక భారీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సమాజంలో పెరిగిపోతున్న వ్యసనాలకు వ్యతిరేకంగా యువతను చైతన్యపరిచేందుకు కార్యక్రమాన్ని చేపట్టారు.ఏర్పాటు చేశారు.

## నందిగామ పోస్టాఫీసుకు నూతన భవనం





**ఆగష్టు 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):**మెయిన్ పోస్టాఫీసుకు నూతన భవనం మంజూరు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ని కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న భవనం ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని, నూతన భవనంతో మెరుగైన పోస్టల్ సేవలు అందుతాయని తెలిపారు.. ప్రజా దర్బార్‌లో సమస్యలపై తక్షణ చర్యలు నందిగామ మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు ఇచ్చారు. అర్హులందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## పెదపట్టపుపాలెంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ వేమి రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి ఉలవపాడు,** మండలం లోని పెద్దపట్టపుపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభోత్సవం చేశారు. గ్రామ సమీపంలోని బకింగ్ హామ్ కాలువపై 20 లక్షల రూపాయల సొంత నిధులతో ఎంపీ వేమిరెడ్డి బ్రిడ్జి నిర్మించారు. అలాగే 20.5 లక్షలతో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం జరగగా, రెండింటిని నేతలిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఊరంతా ఒక్కటై, అభిమాన నేతలకు ఘన స్వాగతం పలికారు. ఎంపి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. పెదపట్టపుపాలెం అంటే నాకు ప్రత్యేకమైన అభిమానం. గ్రామ పెద్దలు అడిగిన వెంటనే 20 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయించాను. ఈరోజు బ్రిడ్జిని చూస్తుంటే, స్థానికులకు ఎంతో మేలు చేశానన్న సంతోషం ఎక్కువగా కలుగుతోంది. ఎంపీ లాండ్స్ ద్వారా నియోజకవర్గానికి 1.35 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు . స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిస్వార్థమైన ప్రజా సేవకుడు. పట్టుదలతో ముఖ్యమంత్రిని మంత్రులను ఒప్పించి నిధులు తీసుకురావడంలో దిట్ట. అలాంటి వ్యక్తి ఎమ్మెల్యే కావడం మీ అదృష్టం. రెండేళ్ల నుంచి చూస్తున్నాను... అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం మీ కళ్ళముందు కనిపిస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరంతా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానీ చెప్పారుఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తూపిలి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ ఆవుల వాసు, స్థానిక నాయకులు ప్రళయకావేరి రామమూర్తి, ఊటుకూరి రాంబాబు, పుల్లా వెంకట్ రెడ్డి, వెయ్యాల అశోక్, గ్రామ కాపులు, పెద్దలు పాల్గొన్నారు.

## సిఐ శ్రీనివాసులుకు జిల్లా ఉత్తమ ప్రశంసా పత్రం ప్రదానం..!!




**తిరుపతి, ఆగస్టు 15: క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో ప్రతిభ కనబరిచిన సిఐ శ్రీనివాసులు జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శనివారం నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల చేతుల మీదుగా ఆయన ఈ గౌరవాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, శాంతిభద్రతల పరిరక్షణలో అందించిన విశేష సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు మాట్లాడుతూ... జిల్లా ఉన్నతాధికారుల నుంచి ప్రశంసా పత్రం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ గౌరవం ప్రజా సేవలో మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో పనిచేయడానికి తనకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

## కాంట్రాక్టర్లకు ఇబ్బందులు లేకుండా నిధుల సమస్య పరిష్కారం



**ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం కాంట్రాక్టర్లతో సమావేశమయ్యారు. అభివృద్ధి పనులు సకాలంలో కొనసాగేందుకు నిధుల లభ్యతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారమే లక్ష్యం -- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యలను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి వెంటనే తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ఫాలోఅప్ చేస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలకు స్పందించడం తమ బాధ్యతని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## బీసీ నేతలపై అక్రమ కేసులు ఆపాలి: రమేష్ గౌడ్



**ఆగష్టు 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కూటమి ప్రభుత్వం బీసీ నేతలను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు, అరెస్టులతో వేధిస్తోందని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆరోపించారు. చింతాడ రవికుమార్, ఎమ్మెల్యే విరూపాక్షి నాయుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. 'రెడ్‌బుక్' పేరుతో పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. వేధింపులు కొనసాగితే బీసీ సమాజం నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని రమేష్ గౌడ్ హెచ్చరించారు.

## బాపట్ల జిల్లా కోర్టులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ది 15 ఆగష్టు 2026. (బాపట్ల క్రైమ్ కౌంటర్)** బాపట్ల జిల్లా కోర్టుల సముదాయంలో భారతదేశ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా జడ్జీలు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భావితరాలకు పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని చాటిచెప్పేలా కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) శ్రీ కె. మధు స్వామి, అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎం. పవన్ కుమార్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎం. కళ్యాణి, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి. రేణుకలత, బాపట్ల జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్, ఏజీపీ నల్లమోతు సుబ్బారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస రావు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీంద్ర బాబు మరియు న్యాయవాదులు తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. కోర్టు సిబ్బంది, బార్ అసోసియేషన్ సభ్యులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.


## ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన బాలింత కొద్దిసేపటికే మృతి

**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.నోముల నర్సయ్య.**మాచర్ల పట్టణంలోని రామకృష్ణ హాస్పిటల్‌లో ప్రసవం ముగించుకుని ఆసుపత్రి నుంచి సంతోషంగా ఇంటికి వెళ్లిన ఒక బాలింత, కొద్ది గంటల్లోనే అకస్మాత్తుగా మృతి మాచర్ల పట్టణంలో చోటుచేసుకుంది. బంధువుల కథనం ప్రకారం మాచర్ల మండలం పరిధిలోని ఏ-కోనంపేట గ్రామానికి చెందిన నేనావత్ మంగాబాయికి, చిన్న నాయక్ తో మూడేళ్ల క్రితం వివాహమైంది. ఇది ఆమెకు మొదటి కాన్పు. ప్రసవం నిమిత్తం మంగాబాయిని మాచర్ల పట్టణంలోని రామకృష్ణ హాస్పిటల్‌లో చేర్పించగా, ఈ నెల 11వ తేదీ ఉదయం 11:00 గంటలకు ఆమె సురక్షితంగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది.

తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో శనివారం మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో వైద్యులు వారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లారు. అయితే, సాయంత్రం 5:00 గంటల సమయంలో మంగాబాయి ఇంట్లో భోజనం చేస్తుండగా అకస్మాత్తుగా స్పృహతప్పి కుప్పకూలిపోయింది. కంగారుపడిన బంధువులు వెంటనే ఆమెను తిరిగి రామకృష్ణ హాస్పిటల్‌కు తరలించారు. పరిశీలించిన ఆసుపత్రి సిబ్బంది, ఆమె మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు ధృవీకరించారు.

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆందోళన

ప్రస్తుతం మంగాబాయి మృతదేహాన్ని రామకృష్ణ హాస్పిటల్ బెడ్‌పైనే ఉంచి, ఆమె బంధువులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. పూర్తి ఆరోగ్యస్వస్థత లేకుండానే



డిశ్చార్జ్ చేశారని, వైద్యుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందని ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత వైద్యులు ఆసుపత్రికి వచ్చి మృతికి గల కారణాలపై స్పష్టమైన సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఈ ఘటనపై స్పందించిన ఆసుపత్రి వైద్యుడు

మాట్లాడుతూ నా కుమారుడు వైజాగ్ లో ఉంటుండటం తో శుక్రవారం సాయంత్రం అక్కడికి వెళ్లాను. బాలింత మృతి చెందిన విషయం తెలియగానే వెంటనే మాచర్ల కు బయలుదేరాను అని తెలిపారు.

నవజాత శిశువును వదిలి తల్లి కన్నుమూయడం తో ఏ-కోనంపేట గ్రామంలో తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి.

## ఎస్ఎస్‌కే స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే వసంత అభినందనలు



**మైలవరం మరో నేత్రం**ఎస్ఎస్‌కే స్కూల్‌కు చెందిన ఎం. తుషిత, అనిల్ జాతీయ అండర్-17 టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చడంతో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ వారిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత పాల్గొన్నారు.

తాటి అనూషకు రూ.60 వేల ఎల్ఓసీ

మైలవరం టౌన్‌కు చెందిన తాటి అనూష వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ సిఫారసుతో రూ.60 వేల ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసీ



మంజూరైంది. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఎల్ఓసీని అనూషకు అందజేశారు. పేదలకు వైద్య సహాయం అందేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని లితీష్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ కాలనీలో 40 ఏళ్ల కామన్‌సైట్ సమస్యకు పరిష్కారం

**ఆగష్టు 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఏపీఐఐసీ కాలనీలో సుమారు 40 ఏళ్లుగా కొనసాగుతున్న కామన్‌సైట్ సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. శుక్రవారం 4వ డివిజన్‌లోని ఏపీఐఐసీ కాలనీలో నిర్వహించిన విజయోత్సవ సభలో వారు పాల్గొన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చొరవతో సమస్యను ఏపీఐఐసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పలుమార్లు చర్చించి, చివరకు క్యాబినెట్ ఆమోదంతో పరిష్కారం కల్పించారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. కాలనీ సమస్యపై ఎమ్మెల్యే మూడు పర్యాయాలు ఏపీఐఐసీ చైర్మన్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారని చెప్పారు. ప్రజల డిమాండ్‌లో న్యాయం ఉండటంతోనే ప్రభుత్వం సమస్యను పరిష్కరించిందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. గతంలోనూ సమస్య పరిష్కారానికి ప్రయత్నించామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కామన్‌సైట్ సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐలా చైర్మన్‌గా ఎన్నికైన అన్నే శివనాగేశ్వరరావు, వైస్ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్‌లను నాయకులు అభినందించారు.






## అలాంటి హీరోను ఎక్కడా చూడలేదు.

ప్రముఖ దర్శకుడు కోడి రామకృష్ణ తెలుగు సినీ పరిశ్రమలోని దిగ్గజ నటుల నిబద్ధత, అంకితభావం గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. నందమూరి బాలకృష్ణ, కృష్ణ, చిరంజీవి, అక్కినేని నాగేశ్వరరావు, రాజశేఖర్ వంటి నటులు తమ పని పట్ల చూపిన పట్టుదల, వృత్తిపరమైన నిబద్ధత వల్లే తెలుగు సినీ పరిశ్రమకు అనేక విజయాలు లభించాయని ఆయన అన్నారు. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ అంకితభావం గురించి కోడి రామకృష్ణ ప్రత్యేకంగా మాట్లాడారు. బాలకృష్ణకు ఒక కథ నచ్చితే, ఆ పాత్రకు మరెవ్వరూ సరిపోరు అన్నంతగా తన్మయత్వంతో నటించేస్తారని ఆయన అన్నారు. బాలకృష్ణ పట్టుదల "భయంకరమైనది" అని రామకృష్ణ అన్నారు. ఆయన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ, బాలకృష్ణ సెట్‌లో అందరితో స్నేహపూర్వకంగా, వినయంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. బాలకృష్ణ అంకితభావానికి ఉదాహరణగా ఒక డాన్స్ షూటింగ్ సంఘటనను రామకృష్ణ వివరించారు. ఒకసారి విజయశాంతితో కలిసి ఒక డాన్స్ నర్సరీలో షూటింగ్ జరుగుతున్నప్పుడు, ఒక ఫాస్ట్ డాన్స్ మూమెంట్ మధ్యలో బాలకృష్ణ కాలుకు తీవ్రమైన గాయమైంది. నర్సరీలో కట్ చేసిన చెట్ల మొద్దులు కింద ఉండేవి. డాన్స్ చేస్తుండగా, ఒక పదునైన మొద్దు బాలకృష్ణ కాలిలోకి గుచ్చుకుపోయింది. నొప్పి విపరీతంగా ఉన్నా, రక్తం కారుతున్నా, బాలకృష్ణ షూటింగ్ ఆపడానికి నిరాకరించారు. బాలకృష్ణ రాకపోవడంతో యూనిట్ సభ్యులు ఆందోళన చెందారు. ఆయనను చూసినప్పుడు, కాలిలో మొద్దు గుచ్చుకుపోయిందని, అది బయటకు రావట్లేదని అర్థమైంది. వెంటనే డాక్టర్లను పిలిచారు. వారు వచ్చి, కాలిలో గుచ్చుకున్న మొద్దును తీయడానికి ఆ చుట్టూ ఉన్న నేలను తవ్వి, మొద్దును బయటకు తీయాల్సి వచ్చింది. ఈ ప్రక్రియకు దాదాపు గంట సమయం పట్టింది. కాలు శుభ్రం చేయించుకున్న వెంటనే, బాలకృష్ణ "తరువాత షాట్ ఏంటి?" అని అడిగారు. తన కాలికి అయిన గాయాన్ని, నొప్పిని లెక్కచేయకుండా షూటింగ్ పూర్తి చేయాలన్న ఆయన పట్టుదల యూనిట్ సభ్యులందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.
ఇదేవిధంగా, సూపర్ స్టార్ కృష్ణ కూడా అటువంటి నిబద్ధతతోనే ఉండేవారని రామకృష్ణ గుర్తుచేసుకున్నారు. కృష్ణ సెట్‌లోకి వస్తే, సాయంత్రంలోగా అన్ని సీన్లు పూర్తి చేయాల్సిందేనని, ఆయన చాలా వేగంగా పనిని పూర్తి చేసేవారని చెప్పారు. అక్కినేని నాగేశ్వరరావు, చిరంజీవి వంటి దిగ్గజ నటులు కూడా సినిమా పట్ల అత్యంత నిబద్ధతతో, నిబద్ధతతో ఉండేవారని ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం కోడి రామకృష్ణ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరలవుతున్నాయి.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?

తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.
పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.
ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు



మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.
గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## వర్షాకాలంలో ఈ మొక్క ఇంట్లో ఉంటే డాక్టర్ దగ్గరకు వెళ్లే అవసరమే ఉండదు..



వర్షాకాలంలో వాము ఆకుల మొక్క ఇంట్లో ఉంటే.. డాక్టర్ అవసరమే ఉండదంటారు.. అవును, ఎన్నో ఔషధ గుణాలున్న వామాకులు తీసుకుంటే.. పలు సమస్యలను నివారించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాము (ూాయిఘుఅఅ ాముజవం) ఆకులు గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరం వంటి కడుపు సమస్యలను తక్షణమే తగ్గిస్తాయి.. ఇందులో ఉండే థైమాల్ (ు్ష్రఎఎశీశ్రీ) అనే రసాయనం వల్ల దీనికి మంచి సువాసన, ఔషధ గుణాలు చేకూరుతాయని పేర్కొంటున్నారు.. వాము ఆకు అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు, ఉపయోగాలు, ఆయుర్వేద చిట్కాలను ఈ కథనంలో సమగ్రంగా తెలుసుకుందాం.. వాము ఆకును కొన్ని ప్రాంతాల్లో కప్పునీలాకు అని కూడా పిలుస్తారు. ఇది మన ఇంటి పెరట్లో సులభంగా పెంచుకోదగిన అద్భుతమైన మొక్క..
మొక్క లక్షణాలు, పెంపకం:
ఈ మొక్క ఆకు చాలా మందంగా, మెత్తగా, బలహీనంగా ఉంటుంది. దీనికి నీరు పెద్దగా అవసరం లేదు, ఎలాంటి ప్రత్యేక శ్రద్ధ లేకుండానే ఇది చక్కగా బ్రతుకుతుంది. పైగా, దీనికి వేరు కూడా అవసరం లేకుండా, ఎక్కడి నుంచి తెచ్చి నాటుకున్నా ఈజీగా బ్రతికేస్తుంది. ఇది సుమారు మూడు అడుగుల వరకు పెరుగుతుంది. వాము ఆకు కేవలం వాము వాసన కలిగి ఉంటుంది, కానీ ఇది వాము (అజ్వైన్) గింజలను ఉత్పత్తి చేసే మొక్క కాదు. వాము గింజలు వేరే జాతి మొక్క నుండి వస్తాయి. వాము ఆకులతో రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. వాము రైస్, బజ్జీలు, చట్నీ, చారు వంటివి సాధారణంగా చేసుకోవచ్చు..
ఔషధ గుణాలు, ఆరోగ్య ప్రయోజనాలు:
వాము ఆకు ముఖ్యంగా దాని ఔషధ గుణాలకు ప్రసిద్ధి. దీని ఆకు రసాన్ని వివిధ వ్యాధులకు మెడిసిన్ గా వాడుతూ ఉంటారు.శ్రమ, కఫ, వాత సంబంధిత వ్యాధులు: ఈ ఆకు శ్రమ, కఫ, వాత సంబంధిత వ్యాధులను నయం చేసే గుణాన్ని ఎక్కువగా కలిగి ఉంటుంది.
దగ్గు, జలుబు, జ్వరం, తలనొప్పి: 10 ఎశ్రీ వాము ఆకు రసాన్ని తేనెతో కలిపి తీసుకుంటే జ్వరం, దగ్గు, జలుబు (కోల్డ్), తలనొప్పి, అలర్జీ వంటి వాటిని సులభంగా తగ్గించుకోవచ్చు. దగ్గు ఎక్కువగా ఉన్నప్పుడు నాలుగైదు వాము ఆకులను ఉప్పుతో కలిపి తీసుకుంటే కొద్దిసేపటికే దగ్గు నుండి ఉపశమనం లభిస్తుంది.
నీళ్ల విరేచనాలు: ఇది నీళ్ల విరేచనాలను కూడా గణనీయంగా తగ్గిస్తుంది.
శరీర వేడి, నొప్పులు: వాము ఆకు శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. చిన్నపాటి నొప్పులకు, అజీర్తికి, కీళ్ల నొప్పుల వంటి సమస్యలకు ఈ మొక్కను ఉపయోగించుకోవచ్చు.నులిపురుగులు, కడుపు క్రిములు: కడుపులో ఉండే సూక్ష్మక్రిములను, నులిపురుగులను చంపే గుణం ఈ ఆకుకు అధికంగా ఉంది. ఆకు రసాన్ని వేడినీటిలో కలిపి తీసుకుంటే నులిపురుగులు చనిపోయి బయటకు వచ్చేస్తాయి.
మూత్రపిండాలు, హృదయ సంబంధిత జబ్బులు: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారికి, హృదయ సంబంధిత జబ్బులు ఉన్న వారికి ఇది ఒక అద్భుత సంజీవినిగా పేర్కొంటున్నారు..
ఆకలి, జీర్ణశక్తి: వాము ఆకుకు ఆకలిని పెంచే గుణం ఎక్కువగా ఉంది. దీనిని తీసుకోవడం వల్ల ఆకలి, జీర్ణశక్తి పెరుగుతాయి.
వాము ఆకులో పైన పేర్కొన్నవే కాకుండా ఇంకా అనేక ఆయుర్వేద ఔషధ గుణాలు ఉన్నాయి. ఇంట్లో ఈ మొక్క ఉండటం ఒక సంజీవిని మెడిసిన్ ఇంట్లో ఉన్నట్లే. మన కుటుంబ సభ్యులకు వచ్చే అనేక చిన్నపాటి రోగాలకు ఎటువంటి మెడిసిన్స్ లేకుండా కేవలం ఈ వాము ఆకును ఉపయోగించి తగ్గించుకోవచ్చు.
అయితే.. ఏమైనా అనారోగ్య సమస్యలున్నా.. సందేహాలున్నా వాము ఆకులను తీసుకునే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.

## పరగడుపున 'ఈ నీరు' తాగితే శరీరమంతా ఏసీలా చల్లబడుతుంది!

ఖరీదైన ఎనర్జీ డ్రింక్స్, జ్యూస్‌లతో పనిలేకుండా కేవలం రూ. 10 బడ్జెట్‌తోనే మీ ఆరోగ్యాన్ని కాపాడుకునే సూపర్ సమ్మర్ హ్యాక్ ఇది. సోంపులో ఉండే చలవ చేసే గుణాలు, ఎండుద్రాక్షలో ఉండే ఐరన్, పొటాషియం వంటి పోషకాలు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడతాయి. మరి ఈ హెల్తీ డ్రింక్‌ను ఎలా తయారు చేసుకోవాలి? ఎవరెవరు దీనిని తాగకూడదో ఇప్పుడు వివరంగా చూద్దాం... శరీరం చల్లబడి ఎసిడిటీ మాయం వేసవిలో కడుపునొప్పి, గుండెల్లో మంట, ఎసిడిటీ సర్వసాధారణం. సోంపు గింజలలోని సహజసిద్ధమైన చల్లదనం కడుపులోని అధిక ఆమ్లాన్ని తగ్గిస్తుంది. ఎండుద్రాక్ష శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ఈ రెండింటి కలయిక వల్ల గ్యాస్ట్రిక్ సమస్యలు, అల్సర్లు వేగంగా తగ్గుముఖం పడతాయి.
2. మలబద్ధకం నివారణ.. రక్తం శుద్ధి ఎండుద్రాక్షలో పీచుపదార్థం, సోంపులో జీర్ణ ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రేగుల కదలికలను సులువుగా మార్చి ఉదయమే కడుపు సాఫీగా అయ్యేలా చేస్తాయి. అంతేకాకుండా, ఇది రక్తంలోని మలినాలను తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. దీనివల్ల ముఖంపై మొటిమలు, మచ్చలు తగ్గి చర్మం సహజంగా మెరుస్తుంది.
3. డీహైడ్రేషన్ నుండి రక్షణ వేసవిలో విపరీతంగా చెమట పట్టడం వల్ల శరీరం నుండి నీటితో పాటు సోడియం, పొటాషియం వంటి లవణాలు కోల్పోతాము. ఎండుద్రాక్షలో పొటాషియం, ఐరన్ మరియు సోంపులో మెగ్నీషియం ఉండటం వల్ల ఈ నీరు శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను పునరుద్ధరిస్తుంది. దీనివల్ల ఎండదెబ్బ తగలకుండా ఉండి.. అలసట, తలనొప్పి, కాలు నొప్పులు రావు.
4. బరువు తగ్గడానికి సహాయపడుతుంది సోంపు గింజలు మీ శరీర జీవక్రియను పెంచుతాయి. ఇది కడుపు నిండిన అనుభూతిని ఇవ్వడం వల్ల పదేపదే జంక్ ఫుడ్ తినాలనే కోరిక తగ్గుతుంది. ఉదయాన్నే పరగడుపున ఈ నీటిని తాగి, ఒక 30 నిమిషాలు వాకింగ్ చేస్తే నెలలో సులభంగా 2 కిలోల వరకు బరువు తగ్గొచ్చు.
తయారు చేసుకునే విధానం
ఒక గ్లాసు ప్యూర్ వాటర్‌లో 10 నుండి 15 నల్ల ఎండుద్రాక్షలను, ఒక టేబుల్ స్పూన్ సోంపు గింజలను వేసి రాత్రంతా నానబెట్టండి.
ఉదయాన్నే నిద్రలేవగానే ఆ నీటిని వడకట్టి పరగడుపున తాగాలి.
నానిన ఎండుద్రాక్షలను, సోంపును పారేయకుండా నమిలి తినేయడం వల్ల పూర్తి ఫైబర్ శరీరానికి అందుతుంది.
గమనిక: ఈ నీటిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు, తాజాగా ఉన్నప్పుడే తాగాలి. ఇందులో ఉప్పు లేదా అదనపు చక్కెర కలపకూడదు.
ఎవరు తాగకూడదు? డయాబెటిస్ ఉన్నవారు: రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు దీనిని తాగే ముందు వైద్యులను సంప్రదించాలి. ఎందుకంటే ఎండుద్రాక్షలో సహజ సిద్ధమైన గ్లూకోజ్ ఉంటుంది.



విరేచనాలు ఉంటే: మీకు ఇప్పటికే మోషన్స్ లేదా విరేచనాలు అవుతుంటే.. రెండు రోజుల పాటు ఈ నీటిని తాగడం ఆపేయాలి. రోజుకు ఒక గ్లాసు మాత్రమే తాగాలి, అంతకంటే ఎక్కువ తాగితే కడుపు ఉబ్బరానికి దారితీయవచ్చు.
మార్కెట్లో దొరికే కెమికల్ ఎనర్జీ డ్రింక్స్‌కు బదులుగా, కేవలం పది రూపాయల వంటింటి వస్తువులతో ఈ వేసవిలో మూడు నెలల పాటు 'కిస్మిస్-సోంపు నీరు' తాగడం అలవాటు చేసుకోండి. ఇది మీ కడుపును చల్లగా ఉంచడమే కాకుండా పూర్తి ఆరోగ్యాన్ని మీ చేతుల్లో పెడుతుంది.
గమనిక: ఈ కథనంలోని అంశాలు అంతర్జాలంలో అందుబాటులో ఉన్న సమాచారం, ఆయుర్వేద నిపుణుల సలహాల ఆధారంగా కేవలం మీ అవగాహన కోసం అందించబడ్డాయి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుని సంప్రదించడం శ్రేయస్కరం.పొట్టలో కాస్త ఇబ్బందిగా అనిపిస్తే చాలు. వెంటనే సోంపు తినేస్తారు. లేదా జీరా తింటారు. ఈ రెండింటినీ వాడడం చాలా మందికి అలవాటైపోయింది. ఈ రెండూ జీర్ణ సమస్యల్ని తీర్చడంలో అంత బాగా పని చేస్తాయి. చాలా త్వరగా రిలీఫ్ వచ్చేస్తుంది. చాలా మంది ఉదయమే పరగడుపున జీరా వాటర్ తీసుకుంటున్నారు. గోరు వెచ్చని నీటిలో జీరా కలిపి తాగుతున్నారు. అయితే ఇంకొందరు మాత్రం జీరా బదులుగా సోంపు గింజలు వాడుతున్నారు.
నిజానికి ఈ రెండు పదార్థాలు జీర్ణ సమస్యల్ని తగ్గించేవే. కాకపోతే..దేనికదే స్పెషల్. ఇప్పుడు చాలా మంది డౌట్ ఏంటంటే..ఈ రెండింటిలో అసలు ఏది బెటర్. పరగడుపున జీరా వాటర్ తీసుకోవాలా లేదా సోంపు వాటర్ తాగాలా. రెండింటిలో ఏది మంచిది అని చర్చించుకుంటున్నారు. మరి ఏది మంచిది. దేని వల్ల ఎంత లాభం ఉంటుంది అనేది వివరంగా తెలుసుకుందాం.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In